RNI Reg-No. 69176/96

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri

CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 253 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: శుక్రవారం 17-04-2026 పేజీలు : 12 వెల: 1-00

## తెలంగాణకు రాజకీయ ప్రాధాన్యం తగ్గిస్తే ఊరుకునేది లేదు

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మహిళా రిజర్వేషన్లకు డీలిమిటేషన్ బిల్లును లింక్ చేయడం పెద్ద కుట్ర అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి డీలిమిటేషన్ బిల్లును తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణకు రాజకీయ ప్రాధాన్యం తగ్గిస్తే ఊరుకునేది లేదన్నారు. మహిళా బిల్లులో బీసీ సబ్ కోటా ఉండాల్సిందే కవిత అన్నారు.

## మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

ఇందులో ఎలాంటి రాజకీయం లేదు... 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు

వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత.... చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం

ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు.... ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది

దీనిని విస్మరించే వారిని మహిళలలు క్షమించరు... ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు

డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు

మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (ఆర్ఎన్ఎ):** మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ ప్రక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్

మిగతా 2లో..



## చారిత్రిక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

- లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు
- డివిజన్ కోరిన విపక్ష సభ్యులు..స్పీకర్ అంగీకారం
- సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (ఆర్ఎన్ఎ):** దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల

మిగతా 2లో..

## తేజస్వి ఎంపి సభ్యత్వం రద్దు చేయాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్య



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని, వాటిని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అలాగే తేజస్వి లోక్‌సభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన

మిగతా 2లో..

## నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత... భానుడి భగభగలతో ఇంటికే పరిమితం అయిన జనం

పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న వాతావరణం చోటు చేసుకుంది. కొన్నిచోట్ల అకాల వర్షాలు, పలుచోట్ల వడగళ్ల వర్షం, చూసాం. ఇప్పుడు ఉన్నట్టుండి వడగాడ్పులు చప్పుడు వింటున్నాం. భానుడి భగభగలతో జనం మిట్ట మధ్యాహ్నం బయటకు వెళ్ళ లేక ఉన్న చోటనే ఇంట్లోనో, కార్యాలయంలోనో ఉండిపోతున్నారు. తెలంగాణలో అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలోఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు

మిగతా 2లో..

## పీజీ వైద్య విద్యార్థి ఆత్మహత్య

### ఉస్మానియా మార్చురీ వద్ద ఆందోళన



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఉస్మానియా ఆస్పత్రిలోని పీజీ హాస్టల్‌లో సురేశ్ అనే వైద్య విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హాస్టల్‌లో మత్తు ఇంజక్షన్, నిద్ర మాత్రలు తీసుకున్నాడు. అయితే, అతడి మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల క్రితమే ఉస్మానియా కళాశాలలో పీజీలో చేరినట్లు చెబుతున్నారు. ర్యాగింగ్ వల్లే సురేశ్ ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వద్ద సురేశ్ కుటుంబ సభ్యులు, గిరిజన సంఘాలు ఆందోళనకు దిగాయి. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి.

## మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- బొలెరోను ఢీకొన్న రెడీమిక్స్ వాహనం
- ప్రమాదంలో 8మంది మృతి..పలువురికి గాయాలు
- మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు



**కర్నూలు, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కర్నూలు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం మండలం చిలకలడోన

మిగతా 2లో..

## 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ అభ్యంతరం.... కులగణన లేకుండా చేపట్టడంలో తొందరెందుకన్న అఖిలేశ్

విపక్షాల అభ్యంతరాలను తోసిపుచ్చిన అమిత్ షా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (ఆర్ఎన్ఎ):** చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా విపక్షాలు తమ అభ్యంతరాలను లేవనెత్తగా.. వాటిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. 2024లో మహిళా రిజర్వేన్లను ఎందుకు అమలు చేయలేదని లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టడానికి ముందు జరిగిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. 2023లోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చామన్నారు. రాజ్యాంగాన్ని ప్రభుత్వం హైజాక్ చేస్తోందన్నారు. దీనిపై అమిత్‌షా స్పందిస్తూ.. బిల్లు ప్రవేశపెట్టకుండానే ఎలా ప్రశ్నిస్తారని అసహనం వ్యక్తంచేశారు. బిల్లు సభలో ప్రవేశపెట్టిన తర్వాత సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పవచ్చన్నారు. ప్రజల్లో ఆందోళన కలిగించేలా విపక్షాల వ్యాఖ్యలు ఉన్నాయని, జనగణన

మిగతా 2లో..

## హైదరాబాద్ రావాల్సిన ఆకాశ విమానాన్ని ఢీకొన్న స్పైస్‌జెట్



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** దేశ రాజధాని ఢిల్లీ ఎయిర్‌పోర్టులో స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. రన్‌వేపై ఆగి ఉన్న ఆకాశ ఎయిర్ విమానాన్ని స్పైస్‌జెట్ విమానం పక్కనుంచి ఢీకొట్టింది. అయితే, ఈ ఘటనలో

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయిలు

# తేజస్వి ఎంపి సభ్యత్వం రద్దు చేయాలి

వ్యాఖ్యానించారు. 'తెలంగాణ డీఎన్ఏ ఉన్న ఎవరైనా తేజస్వి వ్యాఖ్యలను ఖండించాలి. ఈ విషయమై తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు స్పందించడం లేదన్నారు. తేజస్వి సూర్య ఓ తెలివిలేని వ్యక్తి( అంటూ విమర్శలు గుప్పించారు.తెలంగాణ ఏర్పాటుపై ఇంత అజ్ఞానంగా మాట్లాడతారా? రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్రాన్నే అవమానిస్తారా.? తేజస్వి రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడారు. పోరాటం ద్వారా ఏర్పాటైన తెలంగాణను అవమానించారు' అని పొన్నం పేర్కొన్నారు.

# నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎండ వేడిమి నుండి తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 31 వరకు ప్రత్యేక వాతావరణం చూస్తామని ఈ కారణంగా కొన్ని కఠినమైన పరిస్థితులు ఎదురవుతాయని వాతావరణ శాఖ అలర్ట్ చేసింది. వడగాలులు సాధారణ రోజుల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతమైన కోస్తా జిల్లాల్లో వడగాలు పలు ప్రభావం నుంచి బయటపడే ఆలోచన చేయాల్సి ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కనీసం ఐదుగురు వడగాల్పులకు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉష్ణోగ్రత 45 డిగ్రీల నుండి 55 డిగ్రీల వరకు అత్యధిక వేడిమి ఉంటుందనే హెచ్చరికల నేపథ్యంలో డాక్టర్లు, శాస్త్రజ్ఞులు సైతం మానవ సహిత జీవజాలాన్ని, జంతు జాలాన్ని వేడివాతావరణంలో ఎలా రక్షించుకోవాలో, సూచిస్తున్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎవరూ బయటకు వెళ్లకూడదని వాతావరణశాఖ హెచ్చరించింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉక్కపోత అధికం గా ఉంటుందని, గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వడ దెబ్బ తగిలే అవకాశం ఉంది. వేసవి ఉష్ణోగ్రతలు 35డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఉన్నప్పుడు బయట ఎక్కువసేపు తిరిగే వారిలో డీహైడ్రేషన్, తలనొప్పి, తల తిరగడంవంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎండల ధాటి 40–45 డిగ్రీలకు చేరుకుంటే, ప్రమాద స్థాయి మరింతగా పెరుగుతుంది. గడచిన పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో సగటు గరిష్టఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగానే నమోదవుతున్నాయి. విజయవాడ, కర్నూలు, రామగుండం, భద్రాచలం వంటి కొన్ని ప్రాంతాల్లో వేసవి సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45–47డిగ్రీల వరకు కూడా నమోదవుతున్నాయి. అందువల్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను తాకినప్పటి నుంచి తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించడం మంచిది. ఎల్నినో కాస్త ముందే పలుకరించినా భూమధ్య రేఖ వెంబడి పసిఫిక్ మహా సముద్రం వేడెక్కుతుంది. చివరిసరిగా ఎల్నినో పరిస్థితులు 2023లో ఏర్పడ్డాయి. ఈ ఏడాదిరుతుపవనాల సమయంలో అత్యల్ప వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ చెబుతోంది. ఎల్నినో ప్రభావంతో దేశంలో నీటి వనరులకు కొరత ఏర్పడుతుంది.

# హైదరాబాద్ రావాల్సిన ఆకాశ విమానాన్ని ఢీకొన్న స్పైస్‌జెట్

ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నట్లు విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. దిల్లీ నుంచి హైదరాబాద్ బయల్దేరేందుకు ఆకాశ ఎయిర్ విమానం రన్‌వేపై ఉంది. అదే సమయంలో పార్కింగ్ వైపు ప్రయాణిస్తున్న స్పైస్‌జెట్ విమానం.. ఆకాశ విమానాన్ని పక్కనుంచి తాకుతూ వెళ్లింది. ఈ ప్రమాదంలో స్పైస్‌జెట్ కుడివైపు రెక్క భాగం ధ్వంసమవ్వగా.. ఆకాశ ఎయిర్ విమానం ఎడమవైపు భాగం స్వల్పంగా దెబ్బతింది. ప్రమాదంపై ఆకాశ ఎయిర్ అధికార ప్రతినిధి స్పందించారు. "ఈ ఘటనతో ప్రయాణికులు, సిబ్బందిని వెంటనే విమానం నుంచి కిందకు దింపాం. వారి భద్రత మా ప్రథమ ప్రాధాన్యం. ప్రయాణికులను హైదరాబాద్ పంపించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం" అని వెల్లడించారు. అటు స్పైస్‌జెట్ కూడా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు.

# మంత్రాలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

వద్ద బొలెరో వాహనం-రెడీమిక్స్ లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో 8 మంది మృతిచెందగా.. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఎమ్మిగనూరులోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, బాలిక ఉన్నారు. కర్ణాటకలోని చిక్‌మంగళూరుకు చెందిన భక్తులు మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కుమార్ (60), దీపిక వీణ (35), సునీల్ (40), బెల్లి (3), పుట్టమ్మ (60), మీనాక్షి (50), తాయమ్మ (60), లోలాక్షిగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల విచారణ వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై ఏపీ మంత్రులు భరత్, జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

# చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించ నున్నట్లు సభాపతి తెలిపారు. ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ పక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ- అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రధాని మోదీ ఈ సాయంత్రం లోక్‌సభలో ప్రసంగిస్తారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. బిల్లు ఆమోదానికి మరో 68 మంది మద్దతు అవసరం. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది.

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ది ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు.

# 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు చేపట్టలేదని అఖిలేశ్ ప్రశ్నిస్తున్నారు. ఆ పక్రియ ఇప్పటికే మొదలైందన్న విషయం గుర్తించాలి. ప్రస్తుతం ఇళ్ల గణన జరుగుతోంది. ఇళ్లకు ఎలాంటి జాతి ఉండదు. సమాజ్‌వాదీ పార్టీ ఇళ్లకు కూడా జాతిని ఆపాదిస్తోంది. వ్యక్తుల జనగణన జరిగిన సమయంలోనే జాతి ప్రస్తావన ఉంటుందని కేంద్ర మంత్రి కౌంటర్ ఇచ్చారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును సమాజ్‌వాదీ, ఎంఐఎం పార్టీలు వ్యతిరేకించాయి. దక్షిణాది ప్రాంతాలకు ప్రాతినిధ్యం లేకుండా ఈ బిల్లు చేస్తుందన్నారు. ఈ సవరణలు రాజ్యాంగ విరుద్ధమని, అవి శాండ్‌విచ్ బిల్లులని డీఎంకే ఆరోపించింది.మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లులపై లోక్‌సభలో సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, హోం మంత్రి అమిత్ షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. ఈ పక్రియను జనగణనతో ప్రారంభించాలని అఖిలేశ్ యాదవ్ తొలుత సూచించారు. కులగణనను కేంద్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌పై కేంద్రం దూకుడులో అర్థం ఏమిటని ప్రశ్నించారు. 'మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రం ఎందుకు అంత తొందర ప్రదర్శిస్తోంది. మొదటగా జనగణనతో ఈ పక్రియను స్టార్ట్ చేయాలి' అని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్‌కు తన పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. కానీ డీలిమిటేషన్ ద్వారా రిజర్వేషన్ అమలును వ్యతిరేకిస్తున్నామని అన్నారు.ఈ వాదనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఘాటుగా స్పందించారు. 'దేశంలో ప్రస్తుతం జనగణన ప్రారంభమైంది. ఆ తరువాత కుల ఆధారిత సెన్సెస్ కూడా ఉంటుంది. ప్రస్తుతం గృహ గణన జరుగుతోంది. ఇళ్లు కులాల వారీగా ఉండవు. కుదిరితే ఇళ్లకు కూడా సమాజ్‌వాదీ పార్టీ కులాన్ని జోడిస్తుంది. కులగణనతో పాటు జనగణన జరుగుతుందని నేను సభకు హామీ ఇస్తున్నాను' అని హోం మంత్రి అమిత్ షా అన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి
- ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్
- అమెరికా పెట్టుబడిదారులకు తెలయి చేయండి
- అమెరికన్ నేషనల్ వార్ కాలేజీఐ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమయ్యారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్‌ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు.

# పార్లమెంట్ ఆమోదంతోనే తెలంగాణ ఏర్పాటు

## తేజస్విది మిడిమిడి జ్ఞానం అంటూ సింగిరెడ్డి విమర్శలు

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్-భారత్ విభజనతో పోల్చడం దుర్మార్గమని విమర్శించారు. భారత రాజ్యాంగానికి లోబడి, పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాటం ఫలితంగా తెలంగాణ సాక్షాత్కరించిందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. మిడిమిడి జ్ఞానం, అవగాహన లోపంతో బీజేపీ ఎంపీలు తెలంగాణ ఏర్పాటు మీద అవాకులు చెవాకులు పేలుతున్నారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు పక్రియపై బీజేపీ దాడి చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు.. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ విభజన విషయంలో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, బీజేపీ పార్టీ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.మరోవైపు.. తెలంగాణపై తేజస్వి సూర్య దాడిని బీఆర్ఎస్ కూడా ఖండించింది. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగానికి అవమానం జరిగిందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. తెలంగాణ ఎంపీలకు పౌరుషం ఉందా అని ప్రశ్నిస్తూ.. రాష్ట్రాన్ని అవమానిస్తుంటే ఢిల్లీలో ఊడిగం చేస్తున్నారా అని మండిపడ్డారు. 'ఢిల్లీలో డప్పు కొట్టే ఎంపీలకు తెలంగాణ ఆత్మగౌరవం పట్టదా? తేజస్వి సూర్య అజ్ఞానసూర్యుడు. బలిదానాల చరిత్ర తెలంగాణ.. అది నీ బుర్రకెక్కితేనే నోరు తెరువు. మొరిగే ఎంపీలని ఆపండి.. లేదంటే తెలంగాణ గడ్డపై బీజేపీకి అడుగుపెట్టే అర్హత లేదు' అని సూర్య ప్రసంగంపై ఘాటుగా స్పందించారు. అటు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా ఎంపీ తేజస్వి వ్యాఖ్యలపై మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా అవమానం జరిగిందని.. తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ సూర్య క్షమాపణలు చెప్పాలని హరీశ్ డిమాండ్ చేశారు.

## తేజస్వీ వ్యాఖ్యలు సరికాదు: వద్దిరాజు

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య దేశ విభజనతో పోల్చడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన ప్రజలు అహింసా మార్గంలో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం యావత్ ప్రపంచానికి తెలిసిందేనని పేర్కొన్నారు. ఈ వాస్తవాన్ని మర్చిపోయి బీజేపీ ఎంపీ దేశ విభజనతో పోల్చడం దుర్మార్గమన్నారు.


**ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**(మునుపటి పేరు: శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)**

Truhome FINANCE

రిజిష్టర్డ్ ఆఫీస్ : శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోఫ రోడ్డు, ఆల్వార్ పేట,తేనంపేట చెన్నై-600018.
ప్రధాన కార్యాలయము: లెవెల్-3, వాకర్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400 051,

**లాంఛనప్రాయ స్వాధీనత నోటీస్**

ఈ క్రింద పేర్కొన్న ట్రూహూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) అధీకృత అధికారి గారు సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తులు పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు సదరు చట్టంలో ఇవ్వబడిన సెక్షన్ 13(12)లోని అధికారాలతో నియమం 3 సెక్యూరిటీవడ్డీ (ఎన్ఫోర్స్మెంట్) చట్టం 2002లో పేర్కొన్న నియమాలను అనుసరించి, ఈ క్రింద పట్టికలో ఉదహరించిన రుణగ్రహీతలకు రుణంతిరిగి చెల్లించుట కొరకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. ఆ తరువాత రుణగ్రహీతలు రుణం చెల్లించుటలో విఫలమైనారు, కావున రుణ గ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా సదరు (చట్టం) లోని సెక్షన్ 13(4) రూలు 8 పేర్కొన్న చట్టం ప్రకారము ఈ దిగువ ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) సంతకందారు తేది 16-04-2026న దిగువ వివరించిన తనఖా ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీన పరచుకున్నారు. ఈ నోటీసు ద్వారా రుణగ్రహీతలకు, సాధారణ ప్రజలకు తెలియచేయునది ఏమనగా ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) కంపెనీ వారు స్వాధీన పరుచుకున్న దిగువ పేర్కొన్న స్థిర ఆస్తిని యేవిధమైన లావాదేవీలు చేసిన యెడల కంపెనీకి కట్టవలసిన బాకీ మరియు వడ్డీకి లోబడి ఉండును.
చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి నిర్ణీత సమయాన్ని రుణగ్రహీతల దృష్టికి తీసుకురావటమైనది.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**
1.అనసూర్య మరియు ఎం.ఎస్. ముచ్చపోతుల జ్యోతి
2.శ్రీ ముచ్చపోతుల కిరణ్ కుమార్
చిరునామా: హెచ్. నెం. 14-4-90/5,తెలంగాణ కాలనీ, సాగర్ రోడ్, మామిళ్లగూడెం,నల్గొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ – 508004 మరియు 39 పార్ట్, 30 పార్ట్, సర్వే నెం. 513, మామిళ్లగూడ ప్రాంతం, నల్గొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ – 508004

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**
డిమాండ్ నోటీసు తేదీ: 03-11-2023
లోన్ అకౌంట్ నెం. SILHHYDE0001835 కు సంబంధించిన సూచన ప్రకారం, 06-11-2023 నాటికి డిమాండ్ నోటీసు మొత్తం రూ. 13,21,225/- (రూపాయలు పదమూడు లక్షలు ఇరవై ఒక వేల రెండు వందల ఇరవై ఐదు మాత్రమే).

**తనఖా ఆస్తి వివరాలు**
అన్ని విధాలుగా ఉన్న ఓపెన్ హౌస్ ప్లాట్ నెం. 39 (భాగం) మరియు 30 (భాగం), సర్వే నెం. 513 లో, మొత్తం విస్తీర్ణం 251.32 చదరపు గజాలు లేదా 210.13 చదరపు మీటర్లు, నివాస ప్రాంతం లో ఉన్నది. ఇది వార్డు నెం. 14, బ్లాక్ నెం. 4, తెలంగాణ కాలనీ, మామిళ్లగూడ ప్రాంతం, నల్గొండ పట్టణం లో ఉన్నది. అలాగే నల్గొండ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో, నల్గొండ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఉప-జిల్లా పరిధిలో ఉంది. సరిహద్దులు: ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రహదారి , దక్షిణం: ప్లాట్ నెం. 31 మరియు 32 తూర్పు: 30 అడుగుల వెడల్పు రహదారి , పడమర: ప్లాట్ నెం. 38

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**
1.శ్రీ జి. రాఘవేందర్, S/O శ్రీ జి. నాగయ్య
2.శ్రీమతి జి. లక్ష్మమ్మ, W/O శ్రీ జి. నాగయ్య
3.శ్రీ జి. నాగయ్య, S/O శ్రీ జి. హనుమయ్య
చిరునామా: హెచ్. నెం. 7-2-19/D/4, న్యూ ప్రేమ్ నగర్, హనుమాన్ దేవాలయం వద్ద, మహబూబ్ నగర్, తెలంగాణ, ఇండియా – 509001

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**
డిమాండ్ నోటీసు తేదీ: 14-10-2025
లోన్ అకౌంట్ నెం. SLPHMBNR0000108 కు సంబంధించిన సూచన ప్రకారం, 31-10-2025 నాటికి డిమాండ్ నోటీసు మొత్తం రూ. 21,64,247/- (రూపాయలు ఇరవై ఒక లక్షలు అరవై నాలుగు వేల రెండు వందల నలభై ఏడు మాత్రమే).

**తనఖా ఆస్తి వివరాలు**
అన్ని విధాలుగా ఉన్న భూమి/యూడీఎస్ (UDS) మొత్తం 150.00 చదరపు గజాలు, దానిపై నిర్మించబడిన ఆర్‌సీసీ గ్రౌండ్ ఫ్లోర్ భాగం 1122 చదరపు అడుగుల విస్తీర్ణంతో, హెచ్. నెం. 7-2-19/D/4 గల భవనం కలిగిన ఆస్తి, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ మరియు మహబూబ్ నగర్ జిల్లాలో ఉంది. సరిహద్దులు: తూర్పు: జయలక్ష్మి గారి ప్లా ట్పడమర: విక్రేత ప్లాట్ ఉత్తరం: 6 అడుగుల సీరి (సన్నని వీధి) దక్షిణం: 15 అడుగుల రహదారి
ఇది మహబూబ్‌నగర్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు మహబూబ్‌నగర్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉంది.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా**
1.శ్రీ జులూరు వెంకటయ్య, S/O శ్రీ జులూరు కృష్ణయ్య
2.శ్రీమతి జులూరు ధనలక్ష్మి, W/O శ్రీ జులూరు వెంకటయ్య
చిరునామా: హెచ్. నెం. 19-49/10/1, అయ్యప్ప నగర్, దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ, ఇండియా – 508248

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం**
డిమాండ్ నోటీసు తేదీ: 20-12-2025 లోన్ అకౌంట్ నెం. SBTHHYDE0000803 మరియు SLPHHYDE0000841 కు సంబంధించిన సూచన ప్రకారం, 31-12-2025 నాటికి డిమాండ్ నోటీసు మొత్తాలు ఈ విధంగా ఉన్నాయి: రూ. 5,36,963/- (రూపాయలు ఐదు లక్షలు ముప్పై ఆరు వేల తొమ్మిది వందల అరవై మూడు మాత్రమే) మరియు రూ. 14,42,053/- (రూపాయలు పద్నాలుగు లక్షలు నలభై రెండు వేల యాభై మూడు మాత్రమే)

**తనఖా ఆస్తి వివరాలు**
హెచ్. నెం. 19-49/10/1, ప్లాట్ నెం. 43, మొత్తం విస్తీర్ణం 230.1 చదరపు గజాలు, సర్వే నెం. 745 లో ఉన్న ఆస్తి, దేవరకొండ గ్రామం & మండలం, నల్గొండ జిల్లా పరిధిలో ఉంది. సరిహద్దులు: ఉత్తరం: 4 లేన్ రహదారి , దక్షిణం: 20 అడుగుల అంతర్గత రహదారి ,తూర్పు: 4 లేన్ రహదారి పడమర: 6 అడుగుల అంతర్గత రహదారి

స్థలం: నల్గొండ , మహబూబ్‌నగర్ సం/- అధికృత అధికారి – ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
తేది: 16-04-2026 (మునుపటి పేరు శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)



**తెలంగాణ ప్రభుత్వం**
**జిల్లా కలెక్టర్, వరంగల్**
**ఫారం - VI**

(భూ సేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరస్థాపన హక్కు చట్టం - 30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ – 1 రూల్ 19 డీడ్ విత్ తెలంగాణ ప్రభుత్వ చట్టం, 2016 (సం.21/2017))

ఆర్.సి.సం. బి / 463/2026 తేది: 30 .03.202

జిల్లా కలెక్టర్, వరంగల్ వారు ఆదేశానుసారం, వరంగల్ జిల్లాలో రాయపర్తి మండలం, కలువపల్లి గ్రామంలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. 1-24½ గుంటలు ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా 13L OF 7L డిస్ట్రిబ్యూషన్ సబ్ స్టేషన్ కె.వి. 0.807 నుండి 1.063(T.E) వరకు నిర్మాణం కొరకు ఈ దిగువ చూపిన భూములు అవసరం అని నిర్ణయించబడినది. భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరస్థాపన హక్కు చట్టం -30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ –1 రూల్ 19 డీడ్ విత్ తెలంగాణ ప్రభుత్వ చట్టం, 2016 (సం.21/2017) అనుసరించి ప్రకటన\ జారీ చేయబడినది.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు నం. 63 ఇరిగేషన్ & CAD తేదీ: 29-07-2017 ద్వారా ఈ యాక్ట్ (JCRDLIS) ప్రాజెక్ట్ ప్రజా ప్రయోజనార్థం భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరస్థాపన హక్కు చట్టం -30/2013 డీడ్ విత్ తెలంగాణ ప్రభుత్వ చట్టం, 2016 (సం.21/2017) లోని సెక్షన్ 10 ఎ లోని నిబంధనలు అనుసరించి చాప్టర్-2 లోని సామాజిక ప్రభావ అధ్యయన నివేదిక మరియు చాప్టర్ 3 లోని ఆచరణ భూతక చర్యల నుండి మినహాయించబడినది.
కాబట్టి, ఈ ప్రాజెక్ట్ వరంగల్ జిల్లాలో రాయపర్తి మండలం,కలువపల్లి గ్రామంలో ఉన్న విస్తీర్ణం ఎ. 1 - 24½ గుంటల గల భూమి ఈ కింద చూపిన విధముగా భూసేకరణలో ఉన్నదని ప్రకటించబడినది.

**షెడ్యూల్**

గ్రామం: కలువపల్లి మండలం: రాయపర్తి జిల్లా: వరంగల్

| క్రమ సంఖ్య | సర్వే నెం./ఇంటి నెం. | యాజమా స్వపు హక్కు | భూమి రకం | భూసేకరణ చేయు విస్తీర్ణం (ఎ.గుం) | భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు | చెట్లు/కట్టడములు |
|---|---|---|---|---|---|---|
| 1 | 307 | పట్టా | మెట్ట | 1--15 | పట్టేదారులు (భూభారతి ప్రకారం) కూనబోయిన వెంకటేష్ తండ్రి కొమురయ్య కూనబోయిన కుమారస్వామి తండ్రి కొమురయ్య కూనబోయిన నాగరాజు తండ్రి కొమురయ్య చిలుకాని శ్రీను తండ్రి కొమురయ్య చిలుకాని సావిత్రి భర్త యాకయ్య చిలుకాని ఎల్లయ్య తండ్రి సోమయ్య చిలుకాని సావిత్రి భర్త యాకయ్య చిలుకాని కొమురయ్య తండ్రి చంద్రయ్య డి సురేఖ భర్త సంపత్ రావు అన్నమనేని | |
| | | | | | అనుభవదారులు రోడ్ (0.02) | |
| | | | | | కూనబోయిన వెంకటేష్ తండ్రి కొమురయ్య (0.09) | |
| | | | | | కూనబోయిన నాగరాజు తండ్రి కొమురయ్య (0.11) | |
| | | | | | కూనబోయిన కుమారస్వామి తండ్రి కొమురయ్య (0.11) | |
| | | | | | చిలుకాని శ్రీను తండ్రి కొమురయ్య (0.10) | |
| | | | | | చిలుకాని యాకయ్య తండ్రి చంద్రయ్య(0.05) | |
| | | | | | చిలుకాని సునీత భర్త లచ్చయ్య (0.07) | |
| 2 | | | | 0-021/2 | బి టి రోడ్ | |
| 3 | 326 | పట్టా | మెట్ట | 0-07 | పట్టేదారులు (భూభారతి ప్రకారం) యం డి ఖాజా మియా తండ్రి పర్వుద్దిన్ కుక్కడపు సోమయ్య తండ్రి శంకరయ్య | |
| | | | | | అనుభవదారులు యం డి ఖాజా మియా తండ్రి పరీపుద్దిన్ | 1-858 1- పైప్ లైన్ |
| మొత్తం విస్తీర్ణం | | | | 1-241/2 | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం, 2013(నెం. 30/2013) నియమంలోని సెక్షన్ 11(1) ప్రకారం రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017) సంబంధిత భూయజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారిచేయనైనది.
భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టరు, వరంగల్ మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో ! కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. జిల్లా కలెక్టర్, వరంగల్ గారు భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణ ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, వరంగల్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.భూసేకరణ విషయములో సంబంధించిన భూయజమానులకు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, వరంగల్ లేదా భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారికి లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.
ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల, ముందు వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.

సం//- భూసేకరణ అధికారి మరియు, రెవెన్యూ డివిజనల్ అధికారి, వరంగల్
సం//- అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) వరంగల్
సం//- జిల్లా కలెక్టర్ వరంగల్

DIPR RO.No.48/LA/PP/Publication/2026-27

# మీకు పానీ పూరీ ఇష్టమా? అయితే మీకు ఓ హెచ్చరిక!

పానీ పూరి ఒక ఉత్తర భారతీయ చిరుతిండి. కానీ ఇప్పుడు భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన స్నాక్స్‌లో పానీ పూరీ ఒకటి. తమిళనాడులో పానీ పూరీని ట్రాలీ షాపుల్లో, అన్ని మూలల బుట్టల్లో పెట్టి విక్రయిస్తారు.నాలుకపై పులుపు మరియు ఉప్పు రుచిని నిలుపుకోవడం వల్ల పానీ పూరి కూడా కరకరలాడుతూ ఉంటుంది. కాబట్టి, ఇది పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన చిరుతిండి. వడ, పజ్జీ, పొండా చిరుతిళ్లు మారిపోయి నేడు అందరూ పానీ పూరీ కోసం చూస్తున్నారు. పానీ పూరీ నేడు వీధి దుకాణాల నుండి గాజుతో చేసిన పెద్ద హెూటళ్ల వరకు ప్రతిచోటా అమ్ముడవుతోంది. నాలుక రుచిని అందరూ ఆక్రమించినందున పానీ పూరీ శరీరానికి మేలు చేస్తుందా? సమాధానం లేదు. దుష్ప్రభావాలు ఎక్కువగా ఉంటాయి.

### క్యాన్సర్‌కు కారణమవుతుంది

పూరీ చేయడానికి ఉపయోగించే నూనె ఎంత స్వచ్ఛంగా ఉంటుందో తెలుసుకోవడం ముఖ్యం. సాధారణంగా నూనెను కాచి ఒకసారి మాత్రమే ఉపయోగించాలి. అయితే చాలా దుకాణాల్లో ఆ నూనెను మళ్లీ మరిగించి వాడుతున్నారు. వాడిన నూనెలో వేయించిన పూరీని మళ్లీ మళ్లీ తీసుకుంటే శరీరంలో చెడు కొవ్వు పేరుకుపోతుంది. ఇది క్యాన్సర్‌కు కారణమయ్యేంత ప్రమాదకరం. పాన్ మసాలా పానీ పూరీలో కలుపుతారు. పాన్ మసాలా కూడా ఒక రకమైన పొగాకు ఉత్పత్తి. దీని వల్ల పొగాకు వల్ల క్యాన్సర్ వంటి అనేక సమస్యలు వస్తాయి.

### చాలా సోడియం

వృద్ధులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, అధిక రక్తపోటు ఉన్నవారు, హృద్రోగులు మరియు గర్భిణీ స్త్రీలు సోడియం అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోకపోవడమే మంచిది. పానీపూరిలో సోడియం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ రుగ్మత ఉన్నవారు పానీ పూరీని నివారించడం శారీరక ఆరోగ్యానికి మంచిది.

### కడుపులో పురుగు

పానీ పూరీ దుకాణదారులు తమ బొటనవేలితో పూరీని పగలగొట్టి అందులో బంగాళదుంప మసాలాను ముంచి పుదీనా నీటిలో ముంచుతారు. గ్లౌజులు వేసుకోకుండానే పానీ పూరీని చాలా చోట్ల అమ్ముతున్నారు. చేత్తో విరగ్గొట్టి నీళ్లలో ముంచే వ్యక్తి చేయి ఎంత శుభ్రంగా ఉందో గమనించాలి. లేదంటే గోరుపై మురికి పానీ పూరీకి అంటుకుంటుంది. వీటిని తింటే రకరకాల అనారోగ్య సమస్యలు



వస్తాయి. కొన్ని రకాల పురుగులు చేతితో వ్యాపిస్తాయని చెప్పారు. ఈ పురుగులు తిన్నప్పుడు కడుపులో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది.

### వాంతులు మరియు విరేచనాలు

పానీపూరీ అమ్మేవారి చేతిలో ఏదైనా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ఉంటే మనం కొని తినే పానీపూరీ వల్ల వాంతులు, విరేచనాలు అవుతాయి. అలాగే పానీ పూరీని ఎక్కువగా తినడం వల్ల టైఫాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది.

### అపరిశుభ్రమైన పరిస్థితి

పానీ పూరీని చెన్నై మరియు పట్టణ ప్రాంతాలలో రోడ్డు పక్కన ఉన్న దుకాణాల్లో ఎక్కువగా విక్రయిస్తారు. కొన్ని దుకాణాలు మురుగు కాలువకు సమీపంలో ఉన్నాయి. ఇక్కడి పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. అక్కడ అమ్మే పానీ పూరీ పరిశుభ్రంగా ఉందా? అనే ప్రశ్న మనలో తలెత్తాలి.పుదీనా రసం చేయడానికి ఉపయోగించే నీరు అనారోగ్యకరమైనది అయితే అది శరీరానికి అనేక దుష్ప్రభావాలను కూడా కలిగిస్తుంది. కాబట్టి వీధి దుకాణాల్లో అమ్మే, ఆరోగ్యానికి గ్యారెంటీ లేని ఇలాంటి ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం శరీరానికి మంచిది.

### అంటువ్యాధి

పానీపూరీ ప్రపంచంలోనే అత్యంత అంటువ్యాధి కలిగిన ఆహారాలలో ఒకటి. పానీ పూరీ అమ్మేవారికి ఏదైనా అంటువ్యాధి సోకితే అది తిన్న వారికే ఎక్కువగా సోకుతుంది. రుచి కోసం అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం మానుకోండి. పులుపు, రుచిగా ఉండే పానీ పూరీలో పెద్దగా పోషకాలు ఉండవు. రోడ్డు పక్కన షాపుల్లో అమ్మే పానీ పూరీని తినకుండా పరిశుభ్రంగా తయారుచేసి తినవచ్చు. ఇంట్లో మనం పానీ పూరీని పరిశుభ్రంగా తయారు చేసి తినవచ్చు. ఇది మీ శారీరక ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

### ఊబకాయం పెరిగే అవకాశం ఉంది

పానీ పూరీకి ఉపయోగించే ప్రధాన పదార్థాలు మైదా మరియు బేకింగ్ సోడా. దీంతో శారీరక ఆరోగ్యం దెబ్బతింటుంది. వీటిని నిత్యం ఆహారంలో చేర్చుకుంటే బరువు పెరిగే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అలాగే వీరికి మధుమేహం వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. చిన్న పూరీ అంతా జేబుల్లో ఉండడం చూశాం. వీటిని ఎక్కడ తయారు చేస్తారు. వీటిని పరిశుభ్రమైన పద్ధతిలో తయారు చేస్తున్నారా? రెండింటి గురించి మనకు తెలిసి ఉండే అవకాశం లేదు. అందుచేత పానీ పూరీని ఎక్కువగా తినకుండా మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.



# మహిళా రిజర్వేషన్ బిల్లుపై అభ్యంతరం

### కులగణన లేకుండా బిల్లు అమలు కుదరదు... బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమే

### విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** మహిళా రిజర్వేషన్లపై కేంద్రం తీరును రాహుల్ గాంధీ తప్పుబట్టారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న సవరణ కేవలం అధికారం కోసమేనని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా మద్దతు ఇస్తుందని తేల్చి చెప్పారు. గురువారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కులగణన లేకుండా మహిళా రిజర్వేషన్ల అమలులో పారదర్శకత ఉండదని అభిప్రాయపడ్డారు. చిన్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడటమే తమ లక్ష్యమన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కుట్ర జరుగుతోందన్నారు. కుల గణన డేటాను విస్మరించడం అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమేనని అన్నారు. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలకు అన్యాయం జరిగితే సహించబోమని హెచ్చరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లుతో మహిళా రిజర్వేషన్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ఏప్రిల్ 16న పార్లమెంటు ముందుకు రానున్న నేపథ్యంలో ప్రజలను ఉద్దేశించి రాహుల్ గాంధీ ఓ వీడియో విడుదల చేశారు. డీలిమిటేషన్‌తో కేంద్ర ప్రభుత్వం గెర్రీమాండరింగ్‌కు పాల్పడే ప్రయత్నం చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. నియోజకవర్గాలను తమకు అనుకూలంగా పునర్వ్యవస్థీకరించుకునే కుట్ర చేస్తోందన్నారు. గెర్రీమాండరింగ్‌తో మళ్లీ అధికారం పొందేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు.కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేష్ మాట్లాడుతూ.. 'మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మహిళా రిజర్వేషన్లను 2023లోనే అమలు చేయమని కోరాం. మా విజ్ఞప్తిని ఏమాత్రం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఓటమి నిర్ధారణ కావడంతో, అర్ధాంతరంగా ఈ బిల్లును ప్రవేశపెట్టాలని అధికార బీజేపి భావిస్తోంది. డీ లిమిటేషన్ ద్వారా నార్త్, ఈస్ట్, సౌత్, చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. లోక్‌సభ 543 స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలి. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకిస్తాము' అని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు మేము వ్యతిరేకం కాదు. ప్రభుత్వం తెచ్చిన విధానమే తప్పు. రాజకీయ లబ్ది కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తెరపైకి తెచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. అస్సాం, జమ్మూ కాశ్మీర్‌లో జరిగినట్లే నియోజకవర్గాల విభజనలో అవకతవకలకు కేంద్రం యత్నిస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యం చేయడానికే కేంద్రం సాకులు వెతుకుతోంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా విపక్షాలన్నీ ఐక్యంగా పోరాడతాయి' అని అన్నారు.

# గోదావరి జలాల వినియోగంపై యాక్షన్ ప్లాన్

### రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళికలు.... సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలో చంద్రబాబు ఆదేశం

**అమరావతి,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** పోలవరం ప్రాజెక్టు పూర్తి కాగానే గోదావరి జలాలను కుడి, ఎడమ కాల్వల ద్వారా తరలించి.. వాటిని ఏయే అవసరాలకు, ఎంత మేర వినియోగించుకోవాలనే దానిపై ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ కాల్వలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులు నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జూన్ చివరి కల్లా వెలిగొండ స్టేజ్-1 పనులు పూర్తి కావాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఈమేరకు సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు పనులతో పాటు వెలిగొండ, హంద్రీనీవా సుజల స్రవంతి, పోలవరం- నల్లమల సాగర్ లింక్, చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపూడిశిల, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనుల గురించి అధికారులను



ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో భూగర్భజలాల పెంపు, జలధార, జల హారతి కార్యక్రమాలపైనా సమీక్షించారు. శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదిపై నిర్మించ తలపెట్టిన నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగడంతో త్వరితగతిన టెండర్లు పిలవాలని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని.. హోటల్స్, షాపింగ్ ఏరియా ఉండాలని తెలిపారు. ప్రాజెక్టు సమీప ప్రాంతాల సుందరీకరణకు సంబంధించిన డిజైన్లను పరిశీలించారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభించేలా పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చేపట్టిన చర్యలతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయని అధికారులు వివరించారు. ఏప్రిల్ 1 నాటికి 625 టీఎంసీల భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 12 టీఎంసీల నీరు అదనంగా ఉందని తెలిపారు. అదేవిధంగా గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏప్రిల్ నాటికి 0.79 మీటర్ల మేరకు భూగర్భ జలాలు పెరిగాయన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జనాభా ప్రకారం ఆలోచిస్తే నష్టమే

### అందుకే రాష్ట్రాల్లో 50 శాతం పెంపు... బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి

**హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** జనాభా ప్రకారమైతే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం తెచ్చారని తెలంగాణ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై ఆయన మీడియాతో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టాలు చేసిందన్నారు. 1972 లో కాంగ్రెస్ చేసిన డీలిమిటేషన్ వల్ల ఏపీకి ఒక లోక్‌సభ సీటు తగ్గింది. ప్రస్తుత సీట్ల ప్రకారమైతే మహిళలకు 170 సీట్లు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. సీట్లు పెంచి మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే 270కిపైగా సీట్లు వస్తాయి. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా హైబ్రిడ్ పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారని విమర్శించారు.డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని తెలిపారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ విమర్శలు చేస్తున్నారని అన్నారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు.జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది ఎక్కడ ఉందో చెప్పాలని అన్నారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని తెలియదా అని అన్నారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాల తీరుపై మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారని ఇది సరికాదని అన్నారు.

# రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

### యూపి నుంచి రాజ్యసభ దక్కడం గౌరవమే... డబ్బుల మూటలతో రేవంత్ రాజకీయం

### మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు... రేవంత్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆగ్రహం

**న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాలపై ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా?, ఎస్సీ, ఎస్టీ వాటా అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నారా? అంటూ విపక్షాలకు ఆయన ప్రశ్నలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే అని వ్యంగ్యంగా అన్నారు. ఢిల్లీకి ఆయన డబ్బుల మూటలు మోశారని విమర్శించారు. నగదు కేంద్రంగా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. డబ్బున్న వాళ్ళకి ఓటు విలువ ఎక్కువ అనేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య హాస్యాస్పదంగా ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. 543 సీట్లలో మహిళా రిజర్వేషన్లు పెంచమనడం వెనుక ఎస్సీ, ఎస్టీ మహిళలకు నష్టం చేయాలన్న కుట్ర దాగి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు. జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలని ఆ పార్టీ నేతలను ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేక ప్రతిపాదన చేస్తున్నారని వెంటనే దీనిని వెనక్కి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు.

# డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త కోణం

### కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు ఆర్థిక బంధం

**హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** మొయినాబాద్ డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా, ఈ కేసులో కేదార్ అనే వ్యక్తి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ఏడాది దుబాయ్‌లో డ్రగ్స్ ఓవర్ డోస్ కారణంగా మరణించిన కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రరోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, కేదార్‌కు మధ్య భారీ ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ముఖ్యంగా రోహిత్, రితేష్ బ్యాంక్ ఖాతా నుంచి కేదార్‌కు రూ.25 లక్షలు బదిలీ అయినట్లు పోలీసులు పక్కా ఆధారాలు సేకరించారు. ఈ ఆర్థిక లావాదేవీల గురించి రోహిత్ రెడ్డి, రితేష్‌ని ప్రశ్నించగా ఇద్దరూ పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, వారు విచారణకు సహకరించడం లేదని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. మరిన్ని విషయాలు రాబట్టడానికి కస్టడీని పొడిగించాల్సిన అవసరం ఉందని పోలీసులు తమ నివేదికలో స్పష్టం చేశారు.

# అమరావతి పేరులోపై స్పష్టత

**అమరావతి,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** ఏపీ రాజధాని అమరావతి పేరుపై స్పష్టత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. ఇక నుంచి అన్ని అధికారిక నోట్‌లు అమరావతి ఇంగ్లీషులో చివరన టిఐ పేరుతోనే ఉండాలని స్పష్టం చేశారు. కొందరు టిఐ బదులు టిహెచ్ఐ అని రాయడాన్ని తప్పుబట్టారు. అమరావతిని ఇంగ్లీష్‌లో రాసేటప్పుడు చివరిలో టిహెచ్ఐ కి బదులుగా టిఐ ఉండాలని తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు, అధికారులకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# పునర్విభజన జనాభా ప్రకారమే

### రాజ్యాంగం నిర్దేశించింది కూడా ఇదే... సిఎం రేవంత్ గందరగోళ వ్యాఖ్యలు తగవు.... బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**వరంగల్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):** నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. బుధవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని రాంచందర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శించారు.

# అభివృద్ధి, సంక్షేమం, 6 గ్యారంటీల అమలు కోసం 1000 కోట్ల పైగా ఖర్చు - జిల్లా కలెక్టర్ కే.హైమావతి



**సిద్దిపేట ఏప్రిల్ 16 నేటి మనదేశమ్ ప్రతినిధి :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్దిపేట జిల్లా ప్రజల మరియు రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం 6 గ్యారంటీల అమలు కోసం 1000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసిందని జిల్లా కలెక్టర్ కే.హైమావతి తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో మండల స్థాయి సభ నిర్వహించారు. అందులో భాగంగా కొమరవెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కొమరవెల్లి మండల స్థాయి సభలో జిల్లా కలెక్టర్ కే.హైమావతి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల మండల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టిన ప్రజా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల వివరాలు వివరించారు. ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజులపాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని దానిలో భాగంగా ఈ నెల 2వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించామని, ఈరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మండల స్థాయి సభను నిర్వహిస్తున్నామని అన్నారు. మే మాసంలో నియోజకవర్గ స్థాయి మరియు జిల్లాస్థాయి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. 99 రోజుల కార్యచరణలో భాగంగా ప్రతివారం ఒక డిపార్ట్మెంట్ థీమ్ ను తీసుకొని జూన్ 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని మొదటివారం ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించామని, తర్వాత హెల్త్ వీక్, ఇప్పుడు అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజల సురక్షిత ప్రయాణం కోసం వాహనదారులు తప్పకుండా రహదారి భద్రత నియమాలు పాటించాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాలు, డ్రగ్స్ నియంత్రన, రైతు సంక్షేమం, విద్యా కార్యక్రమాలు, క్రీడలు యువజన సంక్షేమం, మహిళా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై నిర్ణీత ప్రణాళిక ప్రకారం 99 రోజులలో నిర్వహిస్తామని తెలిపారు. రైతులు పంట మార్పిడి విధానం మరియు సేంద్రియ వ్యవసాయం చేసి పాటించి అధిక దిగుబడిని సాధించడంతోపాటు భూమి సారం పెరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలో కొత్తగా 25 వేల రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాత రేషన్ కార్డులలో 37 వేల మంది సభ్యులను చేర్చి ప్రతినెల 6580 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, జిల్లాలో 11241 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా 9954 ఇండ్ల గ్రౌండింగ్ జరిగిందని 204 కోట్ల రూపాయల బిల్లులను చెల్లించడం జరిగిందని కొత్తగా ప్రతి నియోజకవర్గానికి మరొక 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సబ్సిడీ కోసం 22 కోట్ల 83 లక్షల రూపాయలు సబ్జరీ అందించడం జరిగిందని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు వినియోగించుకున్న లబ్ధిదారులకు 152 కోట్ల రూపాయల విలువైన ఉచిత విద్యుత్ అందించడం జరిగిందనీ, రైతు భరోసా పథకం ద్వారా మూడు లక్షల పదకొండు వేల మంది రైతుల ఖాతాలలో 392 కోట్ల రూపాయలను తాజాగా జమ చేయడం జరిగిందని, 330 కోట్ల రూపాయలు మహిళల ఉచిత బస్సు ప్రయాణం కు చెల్లించడం జరిగిందని, పేద ప్రజల అభివృద్ధి, రైతుల సంక్షేమ, అభివృద్ధి కోసం 1 వెయ్యి కోట్ల రూపాయలు ఆరు గ్యారెంటీ ల ద్వారా జిల్లాలో ప్రభుత్వం ఖర్చు చేయడం తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్ వ్యవస్థను ప్రవేశపెట్టిందని దానిలో భాగంగా మర్కుక్ మండలంలో ఈ విద్యా సంవత్సరం నుండి తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొండపాక మండల కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో 16 ఎకరాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నదని ఈ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల జీవిత బీమా ప్రతి కుటుంబానికి లభిస్తుందని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ కాలేజీలలో కూడా ఉచిత మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయనున్నదని అదేవిధంగా ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్ తో పాటు ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టనున్నదని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ద్వారా రహదారి భద్రత పై మరియు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా పౌష్టికాహారం తీసుకోవడంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తాసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు సర్పంచులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో గృహ అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



**కామారెడ్డి,ఏప్రిల్ 16.(నేటిమనదేశమ్ ప్రతినిధి)**అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో గృహ అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించబడింది.జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్. సిద్ధాకర్ , ఇన్‌చార్జ్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఆర్. రవీందర్ రెడ్డి,అగ్నిమాపక సిబ్బంది కలిసి ఎన్‌జీఓస్ కాలనీని సందర్శించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందు ప్రియా కాలనీవాసులు హాజరయ్యారు. గృహ అగ్నిప్రమాదాల నివారణ, వాటిని సమర్థంగా ఎదుర్కొనే విధానాలపై అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా ఎల్పీజీ గ్యాస్ వంట గది అగ్నిప్రమాదాలు నూనెతో సంభవించే అగ్నిప్రమాదాలపై ప్రత్యేకంగా వివరించారు."స్టాప్, డ్రాప్ అండ్ రోల్" పద్ధతి, చిన్న అగ్నిప్రమాదాలను నియంత్రించేందుకు బ్లాంకెట్ ఉపయోగించే విధానం వంటి భద్రతా చర్యలను ప్రదర్శించారు. అలాగే ఎల్పీజీ సిలిండర్లను సురక్షితంగా వినియోగించే విధానం, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ప్రాయోగిక సూచనలు అందించారు.కాలనీ నివాసులు చురుకుగా పాల్గొని అగ్నిమాపక శాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.అదేవిధంగా ఫైర్ సర్వీస్ వీక్ 2026 సందర్భంగా జిల్లాలోని ఇతర ఫైర్ స్టేషన్ల అధికారులు సిబ్బంది తమ తమ పరిధిలో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జిల్లా అగ్నిమాపక అధికారి సుధాకర్ తెలిపారు.

## అనాథ పిల్లలతో జన్మదిన వేడుకలు నిర్వహించిన వై పవన్ కుమార్




**మల్కాజిగిరి, ఏప్రిల్ 16: (నేటి మనదేశమ్):** సామాజిక బాధ్యతను చాటుతూ మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ కుమారుడు వై. పవన్ కుమార్ తన జన్మదినాన్ని అనాథ పిల్లలతో కలిసి ప్రత్యేకంగా జరుపుకున్నారు. పివిఎన్ కాలనీలోని ఫ్యూచర్ ఫౌండేషన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం అక్కడి పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రశాంత్ కుమార్, ప్రేమలత, సాయిచరణ్, సందీప్, మౌనిక తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగుతూ, పిల్లల్లో ఆనందాన్ని నింపింది.

## వాజ్‌పాయ్ నగర్ అండర్ బ్రిడ్జ్ పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే మర్రి



**నేరెడ్ మెట్, మల్కాజిగిరి, ఏప్రిల్ 16: (నేటి మనదేశమ్):** మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని వాజ్‌పాయ్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర రవాణా, రహదారులు మరియు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌ను కోరారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఈ అంశంపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఔటర్ రీజినల్ రింగ్ రోడ్ పరిధిలోని రహదారులను జిహెచ్ఎంసికి బదిలీ చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి సంబంధించిన కీలక అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా వాజ్‌పాయ్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి ఇప్పటికే రైల్వే బోర్డు అనుమతి లభించినప్పటికీ, పనులు ప్రారంభంలోనే నిలిచిపోయినట్లు వివరించారు.ఈ ప్రాజెక్టును ప్రత్యేక అంశంగా పరిగణించి, రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలోనే పనులను చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టును ఆలస్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లాలని కోరారు.దీనిపై స్పందించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సమస్యను సానుకూలంగా పరిగణిస్తూ, వెంటనే సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. పనులు వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నివారణతో పాటు నేరాలను త్వరితగతిన ఛేదించాలి

**బక్రీద్,హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**జగిత్యాల,ఏప్రిల్ 16(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన, సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు.జిల్లాలో వివిధ కేటగిరీలలో ఉన్న హిస్టరీ షీట్లను సమీక్షించి నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని సూచించారు. అలాగే జిల్లాల మరియు రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు. వేసవి లో జరిగే దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" లో భాగంగా 99 రోజులలో పోలీస్ శాఖ తరపున నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, నేరాలను నియంత్రించడం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం, రోడ్డు భద్రతా చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఇటీవల జరిగిన శ్రీరామనవమి, రంజాన్,హనుమాన్ చిన్న జయంతి వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ తెలిపారు. రానున్న బక్రీద్, హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలను కూడా ప్రణాళిక ప్రకారం శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో ఎస్బీ డిఎస్పీ వెంకటరమణ,సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, జగిత్యాల, మెట్ పల్లి డీఎస్పీలు రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ..

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి ):**ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ అనారోగ్య సమస్యలపై వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం తో కలిసి జిల్లాలోని అన్ని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆరోగ్య సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా నిధులకు గైర్హాజరు కాకూడదని తెలిపారు. రానున్న రోజులలో ఎండ తీవ్రత మరింత అధికమయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు బయటకు వెళ్ళకూడదని, ఒకవేళ వెళ్లవలసి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీల వద్ద ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, శుద్ధమైన త్రాగునీటిని ప్రజలకు వివరించాలని తెలిపారు. దోమలు వ్యాప్తి చెందకుండా నివారించాలని, గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆకాంక్షిత బ్లాక్, జిల్లా కార్యక్రమంలో భాగంగా గర్భిణీల వివరాలను 100 శాతం నమోదు చేయాలని, ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించేలా మెరుగైన చికిత్సలు అందించాలని తెలిపారు. రక్తహీనత ఉన్న గర్భిణులకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మనోధైర్యం కల్పించి చికిత్స అందించాలని తెలిపారు. మాతా శిశు మరణాలు లేకుండా వైద్యులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి వి టి జి గ్రామాలలో నెలకు 2 సార్లు వైద్య బృందం సందర్శించాలని, గిరిజనులలో మధుమేహం, రక్తపోటు ఉన్న వారిని గుర్తించి అవసరమైన చికిత్స, మందులు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి


**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బి.ఎస్ లత**

**అగ్నిమాపక వారోత్సవాల్లో రక్తదాన శిబిరం**




**జగిత్యాల, ఏప్రిల్ 16(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**రక్తదానం పట్ల ఇలాంటి అపోహలు అనుమానాలు అక్కరలేదని ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటారని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అన్నారు.ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారం రోజులపాటు అగ్నిమాపక అమరవీరుల స్మారక వారోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రం ఆవరణలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సైదులు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సహకారంతో గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బి.ఎస్ లత హాజరై ఈ రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ రక్తదానం పట్ల ఇలాంటి అపోహలు అనుమానాలు అక్కరలేదని ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు.అలాగే అగ్నిప్రమాదాలు మరియు ఇతర విపత్తులు సంభావించిన సందర్భంలో క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకొని ఆస్తులు, ప్రాణాలు కాపాడడంలో ముందుండేది అగ్నిమాపక సిబ్బందిదే ప్రధానపాత్ర అనీ, వారిని ముందుకు నడిపించే అధికారులే అసలైన రియల్ హీరోస్ అన్నారు. అనంతరం అగ్నిమాపక శాఖలో అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళు లు అర్పించారు.కాగా ఈ రక్తదాన శిభిరంలో జిల్లా అధికారి సైదులుతో పాటుగా 23 మంది అగ్నిమాపక అధికారులు, సిబ్బంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సైదులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కొమురవెల్లి వేణుగోపాల్, జగిత్యాల, ధర్మపురి అగ్నిమాపక కేంద్రం అధికారులు కృష్ణ కాంత్, శ్రీకాంత్ సంబంధిత శాఖ ఉద్యోగులు, సిబ్బంది, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డా. రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యతలో తేడాలు వస్తే బాధ్యులపై చర్యలు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





**కోదాడ ఏప్రిల్ 16: (నేటి మనదేశమ్):** ప్రజా సంక్షేమలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఇందులో భాగంగానే కోదాడ 100 పడకల అసూపత్రిని నిర్మిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. గురువారం కోదాడ ఏరియా అసూపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోదాడ 100 పడకల ఆసుపత్రిని నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలలో రాజీ పడొద్దని నాణ్యతలో ఏమైనా తేడాలు ఉంటే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు ఇబ్బంది కలగకుండా మెట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఆస్పత్రికి సరిపడా పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ఆసుపత్రుల్లో గర్భిణిలకు సాధారణ ప్రసవం జరిగేలా చుడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, ఆస్పత్రి సూపరిండెంట్ దశరథ నాయక్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసిల్దార్ వాజిద్ అలీ, డాక్టర్లు పద్మావతి, నరసింహ, లక్ష్మణ్, మెడికల్ ఈఈ రాజశేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'సంభవం'... క్రేజీ ఐడియా ఇది



గత కొన్నేళ్లలో మలయాళ దర్శకులు బాగా డెవలప్ అయ్యారు. క్రైమ్, హారర్, సస్పెన్స్ ఈ మూడు అంశాలను తీసుకుని వాటికి పోలీస్ ఆఫీసర్ల బ్యాక్ డ్రాప్ జోడించి చాలా సినిమాలు తీశారు. వాటిలో అత్యధిక శాతం హిట్టయినవే. మనోళ్లు కూడా ఓటిటిలో డబ్బింగ్ రూపంలో చూసి ఆహా ఓహో అన్నవాళ్ళే. ఈ సిరీస్ లో ఒక కొత్త మూవీ వచ్చింది. దాని పేరు సంభవం అధ్యాయం ఒన్ను. నేరుగా హాట్ స్టార్ లో రిలీజైన ఈ మూవీకి సోషల్ మీడియాలో చాలా సపోర్ట్ దక్కుతోంది. ఎందుకో చూద్దాం. అసలీ స్టోరీ పాయింటే క్రేజీగా ఉంటుంది. కేరళ ఆంధ్ర సరిహద్దులో ఉండే ఒక అటవీ ప్రాంతానికి ట్రాన్స్ ఫర్ మీద వెళ్తాడు ఆనంద్. దారిలో ఒక యాక్సిడెంట్ కనిపించి గాయపడిన మరో పోలీసును ఆసుపత్రిలో చేరుస్తాడు. డ్యూటీ చేరే సమయంలో అడవిలో జరిగిన ఒక దాడి గురించి తెలిసి మరో ఇద్దరు ఆఫీసర్లతో కలిసి అక్కడికి చేరుకుంటాడు. కానీ లోపలికి వెళ్లే కొద్దీ ముప్పై సంవత్సరాల వెనుకటి సంఘటనలు, మనుషులు ఎదురవుతారు. అసలు ట్విస్టులు మొదలవుతాయి. కథని ఇక్కడ చిన్నగా చెప్పినప్పటికీ అసలు కంటెంట్ లో బోలెడు ట్విస్టులు పెట్టారు. టైం లూప్ కాన్సెప్ట్ కొత్తది కాకపోయినా దాన్ని ఒక అడవికి ముడిపెట్టి, కాకి తలతో ఉన్న మనిషి విగ్రహానికి హారర్ ఎలిమెంట్ జోడించి దర్శకుడు జీతూ సతీషన్ మంగళతు కొత్త అనుభూతి కలిగిస్తాడు. ముఖ్యంగా మొదటి అరగంట కాస్త ఓపిగ్గా చూడగలిగితే ఆ తర్వాత స్క్రీన్ ప్లే పరుగులు పెడుతుంది. ముఖ్యంగా సెకండాఫ్ లో వచ్చే మలుపులను ఈజీగా గెస్ చేయలేనంత టిపికల్ గా ఉంటాయి. తెలుగు ఆడియోతో పాటు అందుబాటులో ఉన్న సంభవం అధ్యాయం ఒన్ను ఈ జానర్ సినీ ప్రియులను ఖచ్చితంగా ఆకట్టుకుంటుంది. కాకపోతే మల్లువుడ్ స్టయిల్ స్లో నెరేషన్ ఇందులోనూ ఉంటుంది. ఆ తరహా కథనం అలవాటు లేకపోతే కొంచెం ల్యాగ్ అనిపిస్తుంది. ఇది మొదటి భాగమే. పార్ట్ 2కి ముఖ్యమైన లీడ్ ఇచ్చి ఆసక్తి పెంచారు. సినిమా చూశాక కలిగే సందేహం ఒకటే. ఇంత క్రేజీ ఐడియాలు మలయాళీ మేకర్స్ కి ఎలా వస్తాయో. ఇలాంటివి థియేటర్ కన్నా డిజిటల్ లోనే బాగా ఆడతాయి.

# ప్రతాప్ కష్టాలు పగవాడికి కూడా వద్దు



రేపు విడుదల కాబోతున్న పాపం ప్రతాప్ కు టైటిల్ కు తగ్గట్టే చివరి నిమిషం వరకు అయ్యో పాపం అనిపించే పరిణామాలే జరుగుతున్నాయి. చివరి నిమిషంలో సెన్సార్ చిక్కు ఒకటి వచ్చి పడటంతో నిర్మాతలు ఆఘమేఘాల మీద పరుగులు పెడుతున్నారు. సినిమాలో ఎలాంటి జంతువులను వాడలేదని అనిమల్ వెల్ఫేర్ బోర్డు నుంచి ఒక సర్టిఫికెట్ తెచ్చుకోవాలి. కానీ ఎక్కడో పొరపాటు జరగడంతో దాన్ని మర్చిపోయారు. అది సబ్మిట్ చేస్తే తప్ప సెన్సార్ క్లియరెన్స్ రాదు. కథకు సంబంధించిన ఒక ముఖ్యమైన ట్విస్టు జంతువు మీదే ఉంటుందట. నిన్న సోషల్ మీడియాలో ఈ లీకు తెగ చక్కర్లు కొట్టింది. పగలు మనిషిగా రాత్రి మృగంగా మారిపోయే జంతువు పాయింట్ అంటూ తెగ ఊదరగొట్టారు. ఇది పాపం ప్రతాప్ అనే క్లారిటీ వచ్చేసినట్టే. ఈ లెక్కన హైదరాబాద్ లో ప్లాన్ చేసిన నైట్ ప్రీమియర్లు దాదాపుగా లేనట్టే. ఒకవేళ ఆ టైంకి సమస్య పరిష్కారం కాకపోతే రేపు ఉదయం షోలు లేట్ కావొచ్చు. దీనికొకటే కాదు గతంలో దండోరా కూడా ఇలాంటి ప్రాబ్లమ్ ఫేస్ చేసింది. అప్పుడు ప్రొడ్యూసర్లు పడిన టెన్షన్ అంతా ఇంతా కాదు. ఎట్టకేలకు సెన్సార్ తెచ్చుకుని సమయానికి షోలు వేయగలిగారు. కానీ అప్పుడు వచ్చిన ఇష్యూ జంతువులది కాదు. కొన్ని సన్నివేశాల పట్ల అభ్యంతరం వచ్చింది. అది అంతర్గతంగా సెట్ చేసుకునేది కాబట్టి టైంకి సాల్వ్ అయ్యింది. కానీ పాపం ప్రతాప్ ఇప్పుడు బయటి నుంచి నో యానిమల్ పత్రం తీసుకురావాలి. ఏది ఏమైనా ఇకపై నిర్మాతలు ఇలాంటి విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కనీసం వారం ముందే ఇలాంటి ఫార్మాలిటీస్ అన్నీ పూర్తయ్యేలా చూసుకోవాలి. లేకపోతే డిస్ట్రిబ్యూటర్ల నుంచి ఎగ్జిబిటర్ల దాకా అందరూ ఇబ్బంది పడతారు. తిమ్మరాజుపల్లి టీవీ, బ్యాడ్ బాయ్ కార్తీక్, పల్లిచట్టంబితో పోటీ పడుతున్న పాపం ప్రతాప్ కు అన్నీ సానుభూతులే దక్కుతున్నాయి. ఇదంతా ఎలా ఉన్నా కనీసం థియేటర్లలో సూపర్ అయితే తిరువీర్ కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది.

# పెద్ది... డేట్ ఎందుకు చెప్పలేదు?



అనుకున్నదే అయింది. 'పెద్ది' సినిమా వాయిదా పడింది. ఈ విషయాన్ని ఈ రోజు అధికారికంగా ప్రకటించేశారు. ఐతే మార్చి నెలాఖరు నుంచి వాయిదా వేసినపుడు ఏప్రిల్ 30న రిలీజ్ అంటూ కొత్త డేట్ స్పష్టంగా చెప్పిన చిత్ర బృందం.. ఈసారి మాత్రం ఆ పని చేయలేదు. ఇప్పటికే రెండుసార్లు డేట్ మార్చుకున్న నేపథ్యంలో ఇంకోసారి డేట్ చెప్పి.. అటు ఇటు అయితే జనాల్లో పూర్తిగా క్రెడిబిలిటీ కోల్పోతామన్న భయం కావచ్చు.

జూన్ నెలలో ఇంకో భారీ పాన్ ఇండియా సినిమా అయిన 'టాక్సిక్' రావాల్సి ఉంది. ఆ సినిమా విడుదల తేదీని అనుసరించే 'పెద్ది'కి డేట్ ఫిక్స్ చేయాలని అనుకుంటున్నారు. టాక్సిక్‌ను మార్చి 19 నుంచి వాయిదా వేసినపుడు.. కొత్త రిలీజ్ డేట్ జూన్ 4గా ప్రకటించారు. కానీ ఆ డేట్‌కు పక్కాగా సినిమా వస్తుందా అనే విషయంలో సందేహాలున్నాయి. 'టాక్సిక్' చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసిన కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థే.. విజయ్ చిత్రం 'జననాయగన్'ను కూడా నిర్మించింది. ఆ సినిమా అనివార్య కారణాలతో వాయిదా పడ్డ సంగతి తెలిసిందే. దాని రిలీజ్ విషయంలో చాలా చిక్కుముడులు ఉన్నాయి. వాటన్నింటినీ పరిష్కరించుకుని ఏ తేదీన రిలీజ్ చేస్తారు అన్నదాన్ని బట్టే 'టాక్సిక్' విడుదల కూడా ఆధారపడి ఉంది. కాబట్టి ఈ రెండు చిత్రాల వ్యవహారం ఒక కొలిక్కి వస్తేనే.. 'పెద్ది'ని ఎప్పుడు రిలీజ్ చేయాలన్నది నిర్ణయం అవుతుంది. అందుకే ప్రస్తుతానికి జూన్ రిలీజ్ అని మాత్రమే చెప్పారు. ఈసారి డేట్ చెబితే పక్కాగా ఆ తేదీకి రావాల్సిందే కాబట్టి.. ఎందుకైనా మంచిదని ఆచితూచి వ్యవహరిస్తోంది చిత్ర బృందం. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వి కపూర్ నటిస్తోంది. శివరాజ్ కుమార్, జగపతిబాబు ముఖ్య పాత్రలు పోషించారు. ఏఆర్ రెహమాన్ సంగీతం, రత్నవేలు ఛాయాగ్రహణం సమకూరుస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీస్ సంస్థతో కలిసి వృద్ధి సినిమాస్,




# మృణాల్‌తో సినిమా చేస్తే హీరో చౌటేనా?



సినిమాల్లో పాత్రలను కొంతమంది నిజ జీవితంలో కూడా ఎంతో ఓన్ చేసుకుంటారు. తెరపై వారికి అన్యాయం జరిగితే నిజంగానే వారికేదో నష్టం జరిగినంత ఫీలవుతారు. అలాంటి ప్రభావం చూపగలిగే పాత్రలు చాలా గొప్పవి. బాలీవుడ్ భామ మృణాల్ ఠాకూర్ తెలుగులో అలాంటి పాత్రే చేసింది 'సీతారామం' చిత్రంలో. రామ్ కోసం ఆ సినిమాలో సీత పడే తపనకు ప్రేక్షకులు ఎంతగానో కదిలిపోయారు. రామ్‌ను కోల్పోయిన సీతను చూసి చివర్లో హృదయం ద్రవించి పోతుంది. తన వల్లే ఆ సినిమాలో సీతకు రామ్ దూరమయ్యాడని ఆ చిత్రంలో విష్ణు శర్మ పాత్రను పోషించిన సుమంత్.. మృణాల్‌కు సారీ చెప్పిన సంగతి తెలిసిందే. ఐతే మృణాల్.. ఇలా తన సినిమాల్లో భర్తను కోల్పోయే పాత్ర చేయడం 'సీతారామం'కే పరిమితం కాదు. అంతకుముందు హిందీ 'జెర్సీ'లోనూ ( హిందీ ) అలాంటి క్యారెక్టరే చేసింది. ఇప్పుడు మృణాల్ నుంచి వచ్చిన 'డెకాయిట్'లోనూ చివరికి తన లవర్‌ను కోల్పోతుంది. ఇలా కెరీర్లో ఎక్కువగా భర్త లేదా లవర్‌ను కోల్పోయే పాత్రలు చేస్తున్న నేపథ్యంలో.. తన ఫ్రెండు ఒకరు తనకు 'హజ్బెండ్ మర్డరర్' అనే పేరు పెట్టినట్లు ఒక ఇంటర్వ్యూలో వెల్లడించింది మృణాల్ ఠాకూర్. ఇలాంటి పాత్రలు ఎక్కువ అయిపోతున్న నేపథ్యంలో ఇకపై కొంచెం జాగ్రత్త పడాలేమో అన్నట్లు ఆమె వ్యాఖ్యానించింది. మరోవైపు 'సన్నాఫ్ సర్దార్-2' చిత్రంలో తనకు భర్తగా పెద్ద వయస్కుడైన చుంకీ పాండేను పెట్టడం తనకు నచ్చలేదని వ్యాఖ్యానించింది మృణాల్. ఈ సినిమాలో కొన్ని ముఖ్యమైన ఎమోషనల్ సీన్లు ఎడిటింగ్‌లో లేపేయడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సినిమా సరిగా ఆడకపోవడానికి ఇవే కారణాలన్నట్లు ఆమె మాట్లాడింది. తనకు ప్రేమించేంత ఖాళీ లేదని.. ఇప్పుడే పెళ్లి కూడా చేసుకోబోనని ఆమె ఈ ఇంటర్వ్యూలో స్పష్టం చేసింది ఈ మరాఠీ అమ్మాయి.



# బిజినెస్ న్యూస్



## లాభాల్లో ప్రారంభమై నష్టాల్లో ముగిసిన సూచీలు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. యుద్ధం త్వరలో ముగియొచ్చన్న ట్రంప్ వ్యాఖ్యలతో ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా బ్యాంక్, ఆటోషేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. అమెరికా-ఇరాన్ చర్చల పురోగతిపై ఉన్న అనిశ్చితి కూడా ప్రభావం చూపింది. సెనట?్సక్స్ ఇంట్రాడే గరిష్ఠాల నుంచి వెయ్యి పాయింట్ల మేర పతనమైంది. సెన్సెక్స్ ఉదయం 78,677.56 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,111.24) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,730.32 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత యూటర్న్ తీసుకున్న సూచీ.. 77,674.93 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 122.56 పాయింట్ల నష్టంతో 77,988.68 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 34.55 పాయింట్ల నష్టంతో 24,196.75 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఇన్ఫోసిస్ స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 96.30 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4808 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ధరలు పెంచిన HUL.. లిరిల్, డవ్, పియర్స్ సబ్బులు ప్రియం




ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీ హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సబ్బుల ధరలను పెంచేసింది. ముడి సరకు ధరలు, ప్యాకేజింగ్ ఖర్చులు పెరగడంతో ధరల పెంపు చేపట్టినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా లిరిల్, పియర్స్, డవ్ వంటి సబ్బుల ధరలు 100 గ్రాములకు రూ.2-3 చొప్పున పెరిగాయి. అంటే సుమారు 3-5 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ధరల సవరణతో లిరిల్ 100 గ్రాముల బార్ రూ.41కు చేరింది. పియర్స్ రూ.42, డవ్ సీరమ్ సోప్ రూ.60, డవ్ పింక్ సోప్ రూ.70కి పెంచింది. సబ్బులతో పాటు సర్ఫ్, రెడ్ లేబుల్ వంటి ఇతర ఉత్పత్తులూ ఈ జాబితాలో ఉన్నాయి. గతేడాది జీఎస్టీ రేట్ల సవరణతో ఉత్పత్తుల ధరలు తగ్గించిన హెచ్‌యూఎల్.. ఇరాన్ యుద్ధ ప్రభావంతో ధరలను పెంచేసింది. ముఖ్యంగా సబ్బుల తయారీలో కీలక ముడి పదార్థమైన పామ్ ఫ్యాటీ యాసిడ్ డిస్టిలేట్ (గ్రాఖీూణ) ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో హెచ్‌యూఎల్ ఈ నిర్ణయం తీసుకుంది. సరఫరా కొరత, పామాయిల్ ధరల్లో ఒడుదొడుకుల కారణంగా ఇటీవల కాలంలో పీఎఫ్ఏడీ ధరలు విపరీతంగా పెరిగాయి. అదే సమయంలో పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలు రసాయన ముడి పదార్థాల ధరలు పెరిగాయి. దీనికితోడు సప్లయ్ చైన్ అంతరాయాలు, రవాణా ఖర్చులు, ఇంధన ఖర్చులు కూడా పెరిగాయని హెచ్‌యూఎల్ పేర్కొంది. కమొడిటీ ధరలు, క్రూడ్, పామాయిల్, ప్లాస్టిక్ ధరల పెరుగుదలతో ఎంపిక చేసిన ఉత్పత్తుల ధరలు పెంచామని, వినియోగదారులపై అధిక భారం పడకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు హెచ్‌యూఎల్ ప్రతినిధి పేర్కొన్నారు.

## 19% ప్రీమియంతో విప్రో రూ.15 వేల కోట్ల బైబ్యాక్




: ప్రముఖ ఐటీ సేవల సంస్థ విప్రో షేర్ల బైబ్యాక్‌ను ప్రకటించింది. రూ.15 వేల కోట్లతో షేర్లను తిరిగి కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించింది. ఒక్కో షేరును రూ.250 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించింది. గురువారం నాటి స్టాక్ క్లోజింగ్ ధరతో (రూ.210) పోలిస్తే ఇది 19 శాతం అధికం కావడం గమనార్హం. మొత్తం 60 కోట్ల షేర్లను కొనుగోలు చేయనున్నట్లు కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చింది. కంపెనీ పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్‌లో 5.7 శాతానికి ఇది సమానమని, రూ.15 వేల కోట్లు మించకుండా బైబ్యాక్ చేపట్టనున్నట్లు కంపెనీ వెల్లడించింది. టెండర్ రూట్‌లో ఈ బైబ్యాక్ చేపట్టనున్నట్లు విప్రో తెలిపింది. రికార్డు తేదీ నాటికి విప్రో షేర్లు కలిగిన వాటాదారులు ఈ బైబ్యాక్‌లో పాల్గొనేందుకు అనుమతిస్తామని పేర్కొంది. ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూపు సభ్యులు ప్రతిపాదిత బైబ్యాక్‌లో పాల్గొనేందుకు సంకేతాలు ఇచ్చారని తెలిపింది. రికార్డు తేదీ వివరాలను త్వరలో వెల్లడిస్తామంది. 2019లో రూ.10,500 కోట్లు, 2020 నవంబరులో రూ.9,500 కోట్లు, 2023లో రూ.12వేల కోట్లతో విప్రో బైబ్యాక్ చేపట్టింది. తాజా బైబ్యాక్ విప్రో చరిత్రలో భారీ బైబ్యాక్‌గా నిలవనుంది. మరోవైపు విప్రో తన త్రైమాసిక ఫలితాలను కూడా గురువారం ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం 2 శాతం క్షీణించి రూ.3502 కోట్లకు పరిమితమైంది. సమీక్షా త్రైమాసికంలో కార్యకలపాల ద్వారా వచ్చే ఆదాయం 8 శాతం వృద్ధితో రూ.24,236 కోట్లుగా నమోదైంది. అంతకుముందు త్రైమాసికంతో పోల్చినప్పుడు విప్రో లాభంలో 12 శాతం వృద్ధి నమోదు కావడం గమనార్హం.

## బిందీ-తిలకం' అది పాత సర్క్యులర్.. స్పందించిన సీఈఓ



తన సిబ్బంది మతపరమైన గుర్తులు ధరించవద్దని ప్రముఖ కళ్లజోళ్ల విక్రయ సంస్థ లెన్స్‌కార్ట్ ఆదేశించిందంటూ ఒక సర్క్యులర్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. అది తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వివాదంపై సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ పీయూశ్ బన్సల్ (గ్రావఎబంష్ట్ర ధ్ఞుఅయిఖ్రీ) స్పష్టత ఇచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే..? లెన్స్‌కార్ట్ సిబ్బంది స్టైల్ గైడ్ అంటూ నెట్టింట్లో కొన్ని పాయింట్లు వైరల్ అయ్యాయి. వాటి ప్రకారం.. తన స్టోర్లలో సిబ్బంది నలుపు రంగు హెడ్‌స్కార్ఫ్, నలుపు తలపాగాలు ధరించడానికి అనుమతి ఉంది. తిలకం, బిందీ పెట్టుకోవడానికి మాత్రం అనుమతి లేదు. ఈ పాయింట్లు నెట్టింట్లో చక్కర్లు కొట్టడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. మతపరమైన పక్షపాతం చూపిస్తున్నారంటూ కొందరు నెటిజన్లు పోస్టులు పెట్టారు. ఈ వ్యవహారంపై బన్సల్ ఎక్స్ వేదికగా స్పష్టత ఇచ్చారు. "లెన్స్‌కార్ట్‌కు సంబంధించి ఒక అసత్యప్రచారం జరుగుతోంది. బిందీ, తిలకం సహా ఎలాంటి మతపరమైన వ్యక్తీకరణలపైన కూడా మా సంస్థలో ఆంక్షలు లేవు. మేం ఎప్పటికప్పుడు మా మార్గదర్శకాలను సమీక్షిస్తూనే ఉంటాం. పాత విధానాలు ప్రస్తుత పరిస్థితులను ప్రతిబింబించవు. ఈ గందరగోళం పట్ల క్షమాపణలు కోరుతున్నాం" అని ఒక ప్రకటన విడుదల చేశారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియలో వేసవి దృష్ట్యా రక్షణ చర్యలు..

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి ):** ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్ర వడగాలులు, ఉష్ణోగ్రతల దృష్ట్యా వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు, సేకరణ పనులను నిర్వహించే సిబ్బంది రక్షించడానికి నిర్దిష్ట చర్యలను తప్పక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, మంచిర్యాల, గద్వాల్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్ వంటి జిల్లాలలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం అత్యవసర హెచ్చరికను జారీ చేసిందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు నీడ కల్పించేందుకు తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులు, హమాలీలకు వడదెబ్బ తగలకుండా నివారించడానికి చల్లటి తాగునీరు, మజ్జిగ, ఓ.ఆర్.ఎస్. అందించే "చలివేంద్రాలను" ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎండ తీవ్రతతో వడదెబ్బకు గురి కాకుండా రైతులు తమ ధాన్యాన్ని ఉదయం 11 గంటల లోపు / సాయంత్రం 4 గంటల తర్వాత తీసుకువచ్చేలా ప్రోత్సహించాలని, మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల మధ్య కాలంలో ధాన్యం దించడం, తూకం వేయడం వంటి శారీరక శ్రమతో కూడిన బహిరంగ పనులను పరిమితం చేయాలని, రైతులు ఎండలో వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి, ఖచ్చితమైన టోకెన్ / అపాయింట్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ఐస్ ప్యాక్‌లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక థర్మామీటర్లు కలిగిన ప్రథమ చికిత్స కిట్లు తప్పక అందుబాటులో ఉండాలని తెలిపారు. సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం / 108 అంబులెన్స్ సేవకు సంబంధించిన సంప్రదింపు వివరాలను అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలను గుర్తించేలా అధికారులు, పర్యవేక్షకులకు తగిన శిక్షణ ఇవ్వాలని, కళ్లు తిరగడం / వికారం కలగడం, గుండె వేగంగా కొట్టుకోవడం, గందరగోళం / తీవ్రమైన అలసట లక్షణాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. వడదెబ్బకు గురైన వారిని ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు దాహం వేయకపోయినా తరుచూ నీరు త్రాగాలని, టీ / కాఫీకి దూరంగా ఉండాలని, తలను కప్పుకోవడానికి గొడుగులు, టోపీలు / దూది తువ్వాళ్లను వినియోగించాలని, లేత రంగు, వదులుగా ఉండే దుస్తులను ధరించాలని తెలిపారు. ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడానికి మజ్జిగ, నిమ్మరసం వంటి వాటిని వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. రైతులు ఎద్దుల బండ్లపై వస్తుంటారని ఈ క్రమంలో జంతువుల కోసం ప్రత్యేక నీడ ఉన్న ప్రదేశాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలని, పశువులలో వేడి ఒత్తిడిని నివారించడానికి, వాటి తొట్టెలలో తాజా, చల్లని నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొన్ని ప్రదేశాలలో తీవ్రమైన వేడి కారణంగా, అకస్మాత్తుగా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని, ఈ సందర్భంలో వరి తడవకుండా నివారించడానికి టార్పాలిన్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన మరి దాన్యం కొనుగోలు ప్రక్రియను ఇలాంటి అవాంతరాలు, అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# ఉచిత వేసవి అథ్లెటిక్స్ శిబిరం ప్రారంభం

**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 16 (నేటి మన దేశమ్ ప్రతినిధి)**పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో రాణించడానికి కేవలం ఆట మీద ఆసక్తి మాత్రమే కాకుండా, సరైన ప్రణాళిక, పోషకాహారం మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అవసరం అందులో భాగంగా కిడ్స్ అథ్లెటిక్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి అథ్లెటిక్స్ శిబిరాన్ని ఏప్రిల్ 15వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నారు. రాజీవ్‌నగర్ సమీపంలోని టీజీట్రా న్స్కో మైదానంలో ఏప్రిల్ 15 నుంచి మే 31 వరకు, ప్రతి రోజూ ఉదయం 7 నుంచి 8 గంటల వరకు బాల బాలికలకు ఉచితంగా రన్నింగ్, లాంగ్ జంప్, షాట్ పుట్, జావెలిన్ త్రో వంటి క్రీడల్లో కోచ్ అనిల్ తయ్యప్ప ఇస్తున్నారు. ఆసక్తి గల వారు 93469 80558, 94407 52438 నంబర్లలో సంప్రదించాలి.

# చెరువు పునరుద్ధరన పనులకు భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



**అదిలాబాద్ ఏప్రిల్ 16 (నేటి మన దేశమ్ ప్రతినిధి.**సాత్నాల మండలం సైదేపూర్ చెరువు పునరుద్ధరణ పనులకు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2018 వరదల కారణంగా ఈ చెరువు తీవ్రంగా దెబ్బతిని అప్పటి నుంచి నీటి నిల్వలు జరగకుండా నిరుపయోగంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సయ్యద్‌పూర్ చెరువు పునరుద్ధరణతో స్థానిక రైతులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని,సాగునీటి సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే లాండా సంగ్వి చెరువుకు సంబంధించిన చెక్‌డ్యామ్ నిర్మాణానికి రూ.7 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. చెరువుల పునరుద్ధరణ,సంరక్షణ ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని,భవిష్యత్ తరాలకు నీటి వనరులు నిలకడగా ఉండేందుకు ఇది ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాగునీటి శాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,సర్పంచులు. నాయకులు సంతోష్ ,సురేష్ , రోహిదాస్,దినేష్ ,మహేష్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలతో ప్రజలకు లబ్ది

**రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్**



**జగిత్యాల,ఏప్రిల్ 16(నేటి మన దేశమ్ ప్రతినిధి)**::జిల్లాలో నిర్వహించనున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయి సమావేశాలను అత్యంత పకడ్బందీగా, ప్రజా పాలన ప్రతిబింబించేలా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాలు చారిత్రాత్మకంగా నిలిచేలా సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్రం లో జిల్లాను అగ్రగామిగా నిలపాలని సూచించారు. గురువారం జగిత్యాల పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయగ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈరోజు జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల వారిగా లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని సూచించారు. రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళలకు రుణాలు, కార్పొరేషన్ల ద్వారా అందించిన రుణాలు, మహాలక్ష్మి పథకం, సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలపై అర్హులైన ప్రజలకు ప్రత్యేకంగా వివరించాలన్నారు. మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. విద్య, వైద్యం, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, రైతు సంక్షేమం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాజాత కళాకారుల బృందం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై పాటలు పాడి ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ సమావేశంలో జగిత్యాల రూరల్ మండలం స్పెషల్ ఆఫీసర్ బి. నరేష్, తహసీల్దార్ హకీమ్ ,ఎంపీడీవో రమాదేవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధాల కంటే రోడ్డు ప్రమాదాలే ప్రమాదకరం

**బాధ్యతాయుత డ్రైవింగ్‌తోనే నివారణ: అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్**




**కామారెడ్డి,ఏప్రిల్ 16.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఆధ్వర్యంలో గాంధారిలో నిర్వహించిన "అర్రివ్ ఆలివ్" రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం లో టీజీఎస్పి బెటాలియన్ల అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ మరియు సిగ్నల్ ఉల్లంఘనల వల్ల జరుగుతున్న ఘోర ప్రమాదాలను, జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్‌ల వద్ద తీసుకుంటున్న నివారణ చర్యలను ఆయన పి పి టి ద్వారా ప్రజలకు కళ్ళకు కట్టినట్టు వివరించారు. ఈ చర్యల ఫలితంగా 2025లో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు. నాలుగో రోజు కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజలు హెల్మెట్, సీటు బెల్టులు ధరించి ఇతరులను ప్రోత్సహించారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి టీజీఎస్పి బిఎన్ఎస్ అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్ మాట్లాడుతూ దేశంలో యుద్ధాల వల్ల జరుగుతున్న మరణాల కంటే రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవిస్తున్న మరణాలే అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని టీజీఎస్పి బెటాలియన్ల అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ అన్నారు. జిల్లా ఎస్పీ యం . రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో గాంధారిలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గడిచిన కేవలం ఒకటిన్నర నెల కాలంలోనే దేశవ్యాప్తంగా సుమారు 20 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు శాఖ కఠినమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహిస్తున్నప్పటికీ, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే రోడ్డు ప్రమాదాలను సంపూర్ణంగా అరికట్టడం సాధ్యమవుతుందని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలో ఎస్పీ అమలు చేస్తున్న ఆపరేషన్ కవాచ్, కిడ్స్ విత్ ఖాఖీ మరియు అరైవ్ అలైవ్ వంటి వినూత్న కార్యక్రమాలను, అలాగే ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఐ క్యాంప్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అదనపు డీజీపీ ప్రారంభించారు. స్వయంగా తానే కంటి పరీక్షలు చేయించుకుని ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ శిబిరంలో మొత్తం 276 మందికి నిపుణులైన వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన 39 మందికి ఉచితంగా కళ్లజోళ్లు మరియు మందులను పంపిణీ చేశారు. రహదారి భద్రతపై అవగాహనతో పాటు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహ రెడ్డి, ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి, గాంధారి ఎస్ఐలు, ఎంఆర్ఓ, గాంధారి సర్పంచ్ రేణుక సంజీవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# ముదిగొండలో బాలికలకు ఆరోగ్య భరోసా:

**విజయవంతంగా సాగుతున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ టీకా పంపిణీ.**



**మధిర ప్రతినిధి ముదిగొండ, ఏప్రిల్ 16, నేటి మన దేశమ్** ముదిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా చేపట్టిన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ టీకా పంపిణీ కార్యక్రమం, విజయవంతంగా కొనసాగుతోంది. భవిష్యత్ తరాల మహిళల ఆరోగ్యాన్ని కాపాడాలనే సంకల్పంతో ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య నిపుణులు కోరుతున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 122 మంది బాలికలకు టీకాలు వేసి వారిలో ఆరోగ్య భరోసాను నింపారు. ముఖ్యంగా 14 నుండి 15 సంవత్సరాల వయసు గల బాలికలకు ఈ రక్షణ కవచం వంటి టీకాను అందిస్తున్నారు. చిన్న వయసులోనే ఈ టీకా వేయించడం వల్ల ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధుల నుండి దీర్ఘకాలిక రక్షణ లభిస్తుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. టీకా వేయించుకోవడానికి వచ్చే బాలికలు తప్పనిసరిగా తమ గుర్తింపు పత్రాన్ని వెంట తీసుకురావాలని, కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఈ టీకా ప్రక్రియ జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ వైద్యాధికారి డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, వల్లభి వైద్యాధికారి డాక్టర్ ధర్మేంద్ర స్వయంగా పాల్గొని టీకా ప్రక్రియను పర్యవేక్షించడమే కాకుండా సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమన్వయంతో, అంకితభావంతో సాగుతున్న ఈ కార్యక్రమం పట్ల మండల ప్రజలు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ విలువైన టీకాను అర్హులైన బాలికలందరూ వేయించుకోవాలని ఆరోగ్య శాఖ కోరుతోంది.

# ముదిగొండ పోలీస్ సిబ్బంది పిల్లల ప్రతిభకు ఘన సత్కారం



**మధిర ప్రతినిధి/ ముదిగొండ, ఏప్రిల్ 16, నేటి మన దేశమ్** ముదిగొండ పోలీస్ స్టేషన్‌కు చెందిన సిబ్బంది పిల్లలు విద్యలో విశిష్ట ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు పొందారు. కానిస్టేబుల్ టీవీ కిషోర్ కుమారుడు సంతోష్ కుమార్ ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో 992/1000 మార్కులు సాధించగా, హోంగార్డ్ బానోత్ కిషన్ కుమార్తె హారిక 980/1000 మార్కులు సాధించింది. అలాగే ముల్లగిరి కాంతారావు కుమార్తె ప్రహర్షిని సీబీఎస్ఈ పదవ తరగతిలో 515/600 మార్కులు సాధించి ప్రతిభ చాటుకుంది. ఈ సందర్భంగా ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఓ మురళి ఆధ్వర్యంలో, ఎస్సై జి హరిత మరియు సిబ్బంది కలిసి విద్యార్థులను వారి తల్లిదండ్రులతో సహా పోలీస్ స్టేషన్‌కు ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. విద్యార్థులు సాధించిన విజయాలు పోలీస్ సిబ్బందికి గర్వకారణమని పేర్కొన్నారు. ఇదే పట్టుదలతో ముందుకు సాగి ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థులను అధికారులు ప్రోత్సహించారు. వారి తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని ఆశీర్వదిస్తూ భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాల నుంచే మార్పు రావాలి- ముదిగొండ సీఐ వడ్డేపల్లి మురళీ పిలుపు




**మధిర ప్రతినిధి /ముదిగొండ, ఏప్రిల్ 16,నేటి మన దేశమ్** ముదిగొండ మండల కేంద్రంలోని నవతేజ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికల సమావేశంలో సీఐ వడ్డేపల్లి మురళీ పాల్గొని కీలక సూచనలు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, నడవడికలను గమనించడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. మంచి మార్పు గ్రామాల నుంచే ప్రారంభమవుతుందని, గంజాయి వినియోగం వల్ల కలిగే నష్టాలు మరియు రోడ్డు ప్రమాదాలపై గ్రామస్థాయిలో అవగాహన పెంచాలని సూచించారు. ప్రతి గ్రామంలో నెలకు కనీసం ఒకసారి సమావేశాలు నిర్వహించి ప్రజలకు చైతన్యం కల్పించాలని, ఎక్కడైనా గంజాయి విక్రయం లేదా వినియోగంపై అనుమానం ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రతి కుటుంబం బాధ్యతగా భావించాలని అన్నారు. మండల వ్యాప్తంగా రోడ్డు భద్రత, గంజాయి వ్యతిరేక చర్యలపై పోలీసులు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రజలు అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. అవసరమైనప్పుడు పోలీసు శాఖ నుంచి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# నేరం చేస్తే శిక్ష తప్పదు:

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**ఈ సం. 20 కేసుల్లో నిందితులుగా ఉన్న 36 మందికి జైలు శిక్షలు.**

**నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పిపి లను ఎస్పీ అభినందన**



**జగిత్యాల, ఏప్రిల్ 16(నేటి మన దేశమ్ ప్రతినిధి)**::కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం, శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన పీపీలు రామకృష్ణ రావు, ప్రణయ్,రాజేష్ లను అభినదించి శాలువతో సత్కరించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిందితులకు శిక్షపడుటలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలక పాత్రని , పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయంతో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు. ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదుపడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయటం అభినదనియని అన్నారు. పోలీస్ ఆదికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పోక్సో, హత్య కేసులను ప్రధానమైనవి గా భావించి ముందుకు సాగాలని సూచించారు. గడిచిన రెండు నెలల్లో 20 కేసుల్లో నిందితులుగా ఉన్న 36 మందికి జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విదించడం జరిగిందని తెలిపారు.

# నిరుద్యోగులకు 73 ఉద్యోగాలకు జాబ్ మేళా.

**జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16, (నేటి మనదేశమ్),**జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా ఉపాధి కల్పన ఆధ్వర్యంలో 18 ఏప్రిల్ శనివారం చుంచుపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయం రామాలయం ఎదురు బాబు క్యాంపు నందు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలు 20 సంవత్సరాలు నుండి 34 సంవత్సరాల మధ్య యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నుండి 30 ఉద్యోగ అవకాశాలు; భారత్ హుండాయ్ అర్కా కార్ షోరూమ్ నుండి 43 ఉద్యోగ అవకాశాలు కలవు. కావున జిల్లాలో నిరుద్యోగ యువతి యువకులు ఎనీ గ్రాడియట్ బీటెక్ డిప్లమో ఐటిఐ చేసిన నిరుద్యోగి యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శనివారం ఉదయం 10 గంటలకు సర్టిఫికెట్ జిరాక్సతో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కొండపల్లి శ్రీరామ్ తెలియజేసినారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి కట్టుగా పని చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా పలు సంక్షేమ పథకాల అమలు**
**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల సూచనలతో మెరుగైన పాలన**
**ట్రాఫిక్ నియమాల పాటించడంతో ప్రమాదాల నివారణ, గోల్డెన్ అవర్ సహాయానికి ప్రోత్సాహకం**



**పెద్దపల్లి ఏప్రిల్ 16: (నేటి మనదేశమ్):** గురువారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంబీ గార్డెన్స్ లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన పేరిట పాలన కొనసాగుతుందని, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పింఛన్లు, గృహ జ్యోతి, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి పేరిట వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుండి సూచనలు స్వీకరించి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని పేర్కొన్న కలెక్టర్, తీవ్రవాద దాడులు లేదా భారీ రోగాల కంటే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని అన్నారు. ప్రమాదాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం "ఎరైవ్-ఎలైవ్" కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, ఓవర్ స్పీడింగ్ తగ్గించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వంటి ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్లోపు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రహ వీర్ పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం అందిస్తామని, అలాగే బాధితులకు సమీప ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్ కీలకం..

**- పోలీస్, వైద్య సిబ్బంది సమన్వయంతో ప్రాణాల రక్షణ**
**- డీసీపీ బి.రామ్ రెడ్డి**



**పెద్దపల్లి ఏప్రిల్ 16: (నేటి మనదేశమ్):** "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమం షెడ్యూల్‌లో భాగంగా, గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ గోదావరిఖని వైద్య సిబ్బందితో కలిసి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కి పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు, ప్రమాదాల అనంతరం తక్షణ వైద్య సహాయం ప్రాముఖ్యతపై దృష్టి సారించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని రోడ్డు ప్రమాదాల సమయంలో "గోల్డెన్ అవర్" అత్యంత కీలకమని వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటలో సరైన వైద్యం అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వైద్య సిబ్బంది వేగవంతమైన స్పందన, అత్యవసర చికిత్స అందించడం, బాధితులను సమయానికి రిఫర్ చేయడం వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించడంలో ట్రాఫిక్ నియమాల పాటింపు అత్యవసరమని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మితిమీరిన వేగం నివారణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే విషయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ విషయంలో వైద్య సిబ్బంది కూడా ప్రజలకు సూచనలు ఇవ్వడం ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ రమేష్, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది పరస్పర సహకారంతో రోడ్డు ప్రమాదాల సమయంలో సమర్థవంతంగా స్పందించే విధానాలపై చర్చించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ మరియు వైద్య విభాగాల మధ్య సమన్వయం ఎంత ముఖ్యమో వివరించారు. చివరగా, అధికారులు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలు పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను నివారించవచ్చని, సమాజంలోని ప్రతి వర్గం కలిసి పనిచేస్తే "అరైవ్ అలైవ్" లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, ఆర్ఎమ్ఓ, ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ రమేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సుమారు 80 మంది వైద్య సిబ్బంది హాజరయ్యారు.

# కొట్లాట కేసులలో 8 మందికి జైలు శిక్ష,జరిమానా

**కోదాడ, ఏప్రిల్ 16: (నేటి మనదేశమ్):** కొట్లాట కేసులో 8 మందికి న్యాయస్థానం జైలు శిక్ష జరినామా విధించినట్టు గురువారం కోదాడ రూరల్ ఎస్సై పిహెచ్ గోపాల్ రెడ్డి తెలిపారు. రూరల్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండలం కోమరబండ గ్రామంలోని కొట్లాట కేసులో 8 మందిలో మొదటి ముద్దాయికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 4500 రూపాయల జరిమానా, మిగిలిన ఏడుగురికి ఒక్కొక్కరికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2,500 రూపాయల జరిమానాను కోదాడ మొదటి అదనపు న్యాయస్థానం న్యాయమూర్తి మహమ్మద్ ఉమర్ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. 2017 సంవత్సరం ఫిబ్రవరి నెలలో కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోమరబండ గ్రామంలోని మద్దెల సరిత(భర్త: రాజారామ్)ఇచ్చిన ఫిర్యాదు పై అప్పటి యస్.ఐ. అయిన యం.విజయ ప్రకాష్ కేసు నమోదు చేసినారు. కేసు తదనంతరం విచారణ పూర్తి చేసి కేసు అభియోగ పత్రాలను ఆధారాలతో సహా కోదాడ మొదటి అదరపు న్యాయస్థానం నందు ఫైల్ చేయడం జరిగింది. ఈ కేసు విషయంలో కోదాడ మొదటి అదరపు న్యాయస్థానం న్యాయమూర్తి కేసులోని సాక్షాదారాలు పరిశీలించి కందుల గురుస్వామికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 4500 రూపాయల జరిమానా, అతని వర్గానికి చెందిన మిగిలిన ఏడుగురు కందుల నాగార్జున, కందుల రామకృష్ణ,కందుల నవీన్, కందుల శ్రీకాంత్,కందుల వెంకటేష్ కందుల శోభ మరియు చెవుల వీరబాబు లకు ఒక్కొక్కరికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2,500 రూపాయల జరిమానా అని తీర్పును వెల్లడించారు. ఈ యొక్క కేసులలో న్యాయస్థానం తరఫున ప్రాసిక్యూషన్ తరఫున ఏ పి పి అయిన ఎం డి గౌస్ పాషా వాదనలు వినిపించారని, అందుకు కోర్టు కానిస్టేబుల్ పల్లా నరేష్ సహకరించినారని కోదాడ రూరల్ ఎస్సై పిహెచ్ గోపాల్ రెడ్డి వెల్లడించారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను పకడ్బందీగా అమలుచేయాలి

**అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి**
**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**మేడిపల్లి,ఏప్రిల్ 16(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:జిల్లాలో నిర్వహించనున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయి సమావేశాలను అత్యంత పకడ్బందీగా, ప్రజా పాలన ప్రతిబింబించేలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాలు చారిత్రాత్మకంగా నిలిచేలా సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్రంలో జిల్లాను అగ్రగామిగా నిలపాలని సూచించారు. మండల స్థాయిలో జరిగే సమావేశాల నేపథ్యంలో గురువారం మేడిపెల్లి మండలంలోని పి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈరోజు జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల వారిగా లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని సూచించారు. రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళలకు రుణాలు, కార్పొరేషన్ల ద్వారా అందించిన రుణాలు, మహాలక్ష్మి పథకం, సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలపై అర్హులైన ప్రజలకు ప్రత్యేకంగా వివరించాలన్నారు. మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. విద్య, వైద్యం, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, రైతు సంక్షేమం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. జగిత్యాల జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టే విధంగా సమావేశాలను నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మేడి పెల్లి మండలం స్పెషల్ ఆఫీసర్ సురేంద్ర కుమార్, తహసీల్దార్ మునింధర్, ఎంపీడీవో గంగాధర్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతతోనే హెచ్ఐవీ అవగాహన విస్తరణ

***ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ముందుండాలి - డా. చలమల్ల వెంకటేశ్వర్లు***




**నేరెడ్ మెట్, ఏప్రిల్ 16: (నేటి మనదేశమ్):** యువత సమాజ మార్పుకు కీలక శక్తిగా నిలవాలని, ముఖ్యంగా హెచ్ఐవీ/ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ఉన్న అపోహలను తొలగించడంలో ఎన్ఎస్ఎస్ స్వయంసేవకులు ముందుండాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. చలమల్ల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు ఎన్ఎస్-ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా స్థాయి హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డా. చలమల్ల వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, సామాజిక స్పృహతో సేవా భావం పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆయన దీపప్రజ్వలనతో ప్రారంభించారు. జిల్లాలోని ఏడు కళాశాలల నుంచి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, వందలాది మంది వాలంటీర్లు పాల్గొన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్ జిల్లా సమన్వయకర్త డా. కదిరి హరిత కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ, క్లబ్ లక్ష్యాలు, కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ ప్రొఫెసర్ డా. పింగళి నరసింహారావు, అసోసియేట్ ప్రొఫెసర్ డా. జగన్ మాట్లాడుతూ హెచ్ఐవీ నివారణా మార్గాలు, రక్తదానం ప్రాముఖ్యత, బాధితుల పట్ల మానవత్వంతో వ్యవహరించాల్సిన అవసరంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త సంచాలకులు రమేష్ విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ముఖ్య అతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. వివిధ కళాశాలల విద్యార్థులు నిర్వహించిన పోస్టర్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఎన్ఎస్ఎస్ మొదటి యూనిట్ ప్రోగ్రామ్ అధికారి డా. ప్రదీప్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. అడవి రాజు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "అరైవ్ అలైవ్"రోడ్డుభద్రతపై అవగాహన సదస్సు కార్యక్రమంలో అదనపు డీజీపీ డాక్టర్ అనిల్ కుమార్.

**-అదనపు డీజీపీ డా.అనిల్ కుమార్**



**అదిలాబాద్ ఏప్రిల్ 16 నేటి మన దేశమ్ ప్రతినిధి.** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వారం రోజులపాటు నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" అనే కార్యక్రమాలలో ఈరోజు మధ్యాహ్నం స్థానిక రిమ్స్ ఆసుపత్రి నందు గల రిమ్స్ ఆడిటోరియంలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సులో రాష్ట్ర గ్రేహౌండ్స్ ,ఆక్టోపస్ ఆపరేషన్ అదనపు డీజీపీ డా. అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన అత్యంత అవసరమని పేర్కొంటూ, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్లు,పోలీసులు "లైఫ్ సేవర్స్"గా పనిచేస్తూ ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల తీవ్రమైన గాయాలు తగ్గి ప్రాణనష్టం నివారించవచ్చని, హెల్మెట్ లేకపోతే చిన్న ప్రమాదాలు కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి పిల్లలతో ప్రయాణిస్తున్న ఇద్దరు వాహనదారులకు వారి పిల్లల కోసం ప్రత్యేకంగా పిల్లల హెల్మెట్లను అందజేసి,వాహనంపై ఉన్న ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్,పరిపాలన అడిషనల్ ఎస్పీ పి మౌనిక,శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్,డీఎస్పీలు పోతారం శ్రీనివాస్,ఎల్ జీవన్ రెడ్డి, డాక్టర్స్ ,పట్టణ సీఐలు,పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు,పాల్గొన్నారు.

# గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ మరియు బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ఇంటిగ్రేటెడ్ బీబీఏ కోసం వ్యూహాత్మక కూటమిని ప్రకటించాయి



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 16 (నేటి మన దేశమ్ ప్రతినిధి)**గీతం డీమ్డ్ టు బి యూనివర్సిటీ లో భాగమైన గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ మరియు హైదరాబాద్‌లోని టి-హబ్, సిటీలో ప్రధాన కార్యాలయం కలిగిన బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ఇంటిగ్రేటెడ్ బీబీఏను అందించడానికి గురువారం అధికారికంగా ఒక వ్యూహాత్మక కూటమిని ప్రకటించాయి. ఈ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్, అధికారిక విద్యా పాఠ్యప్రణాళికను మరియు వాస్తవ ప్రపంచ వెంచర్-బిల్డింగ్ అనుభవాన్ని ఒకే, జాతీయంగా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయ డిగ్రీ కిందకు తీసుకువస్తుంది. ఈ కార్యక్రమానికి ఇరు సంస్థల నాయకత్వ బృందాలు, అకడమిక్ హెడ్‌లు, అతిథులు మరియు మీడియా హాజరయ్యారు. భాగస్వామ్య ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా దీనిని అధికారికం చేశారు. ఈ భాగస్వామ్యం కింద, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యా ప్రణాళిక మరియు డిగ్రీ ప్రదాన బాధ్యతను వహించగా, బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అనుభవపూర్వక అభ్యాస భాగస్వామిగా వ్యవహరిస్తుంది. వెంచర్ నిర్మాణానికి అవసరమైన ఆచరణాత్మక నైపుణ్యాలు మరియు నెట్‌వర్క్‌లను విద్యార్థులకు అందించడానికి, బోవర్ ఒక క్రమబద్ధమైన వెంచర్-బిల్డింగ్ లెర్నింగ్ ట్రాక్‌ను అందిస్తుంది. ఇందులో వెంచర్ ల్యాబ్‌లు, అనుభవపూర్వక శిక్షణ, మార్గదర్శకుల అందుబాటు, పెట్టుబడిదారులతో పరిచయం, మరియు స్టార్టప్ ఎకోసిస్టమ్‌తో అనుసంధానం వంటివి ఉంటాయి.ఈ ప్రారంభోత్సవంలో బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అయిన శ్రీ పవన్ అల్లెనా మాట్లాడుతూ, ఈ సహకారం ద్వారా డిగ్రీ మరియు వెంచర్-బిల్డింగ్ ప్రయాణం రెండూ ఏకకాలంలో జరిగే ఒక కార్యక్రమం లభిస్తుందని, ఇది సాంప్రదాయ తరగతి గదికి ప్రత్యామ్నాయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ అయిన డాక్టర్ రాజా పప్పు, 21వ శతాబ్దపు ఆర్థిక వ్యవస్థకు విద్యార్థులను సిద్ధం చేసే విద్యా ప్రణాళికను అందించడంపై గీతం దృష్టి సారిస్తుందని నొక్కి చెప్పారు. అంతేకాకుండా, గీతం హైదరాబాద్ క్యాంపస్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.ఎస్. రావు, ఉద్దేశ్యంతో ఆలోచించగల, దృఢ విశ్వాసంతో వెంచర్ చేయగల, మరియు పర్యవసానాలతో నాయకత్వం వహించగల పట్టభద్రులను అభివృద్ధి చేయాలనే సంస్థాగత దార్శనికతను వివరించారు.

బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ గురించిబోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అనేది హైదరాబాద్‌లోని టీ హబ్ హైటెక్ , సిటీ నుండి పనిచేస్తున్న ఒక రిజిస్టర్డ్ కంపెనీ. ఇది 150,000 మందికి పైగా విద్యార్థులను ప్రభావితం చేసి, 100కు పైగా విద్యార్థి స్టార్టప్‌లను విజయవంతంగా స్థాపించిన ఘనమైన రికార్డును కలిగి ఉంది.


# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**
**వేములవాడలో 99 రోజుల ప్రగతి సభ**



**వేములపాడ, ఏప్రిల్ 16: నేటి మన దేశమ్ ప్రతినిధి** ప్రజా సంక్షేమ పథకాల అమలుపై చైర్మన్ పుల్కం రాజు ప్రత్యేక దృష్టి సారించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్‌లో గురువారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు అల్పాహారం, ఇందిర కుటుంబ జీవిత బీమా, మధ్యాహ్న భోజనం విస్తరణ, పంటల వైవిధ్యకరణ, ప్రకృతి సేంద్రీయ వ్యవసాయం వంటి పథకాలను ప్రజలకు చేరవేయడమే లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించబడిన నేపథ్యంలో రోడ్లు, డ్రైనేజీలు, దేవస్థానం అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో ఆర్.వి రాధాభాయ్, వైస్ చైర్మన్ నరాల శేఖర్, సీఐ వీరప్రసాద్, కౌన్సిలర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతల పరామర్శ




**వేములపాడ, ఏప్రిల్ 16: నేటి మన దేశమ్ ప్రతినిధి** అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ వంకాయల రాజశేఖర్ తల్లి వంకాయల నర్సవ్వ ఇటీవల మృతిచెందారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ బెజగం మహేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నడిగొట్ల హరికృష్ణ, బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ వనపట్ల సందీప్ రెడ్డి, కట్ట తిరుపతి, కట్ట ఎల్లయ్య, పచ్చిమట్ల శ్రీనివాస్, మడుగురి రాజు, ఎరుగొప్పుల బాబు, వంకాయల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తును సవాలుగా తీసుకోండి: ఎస్పీ



**విజయనగరం, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** నేరస్వభావం మారుతుండడంతో కొత్తతరహా కేసులు నమోదవుతున్నాయని ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. ఈ తరుణంలో కేసుల దర్యాప్తును సవాలుగా తీసుకోవాలని అధికారులకు సూచించారు. బుధవారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. దర్యాప్తులో ఉన్న వివిధ కేసులు, చార్జిషీట్ల సమీక్ష చేశారు. అనంతరం ఎస్పీ మట్లాడుతూ కేసుల మిస్టరీలను ఛేదించేందుకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగం.. వ్యక్తిత్వ హననానికి పాల్పడటం వంటివి తీవ్రంగా పరిగణించా లన్నారు. గంజాయి నియంత్రణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

క్షేత్రస్థాయిలో నిఘా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సాక్ష్య యాప్‌ను వినియోగించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సౌమ్య లత, డీఎస్పీలు గోవిందరావు, ఎస్. రాఘవులు, వీరకుమార్, న్యాయసలహాదారులు వై.పరశురాం, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫెయిల్ ...

## చెరువులో దూకి విద్యార్థి ఆత్మహత్య





**చాపాడు(మైదుకూరు) ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో ఫెయిల్ అవ్వడంతో మనస్తాపం చెందిన విద్యార్థి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం కడప జిల్లా మైదుకూరులో జరిగింది. మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన జి.హరి ఈశ్వర్ (18) సమీపంలోని చెరువులో పడి మృతి చెందాడు. మృతుడు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఫలితాలు విడుదలయ్యాయి. ఫైయిల్ అయినట్లు సమాచారం. అలాగే ఈశ్వర్ తండ్రి మునెయ్య ఆరోగ్య పరిస్థితి సరిగా లేదు. ఫలితాలు విడుదల అయిన తరువాత ఈశ్వర్ ఇంటి నుంచి వెళ్ళిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కోరుట్ల పట్టణ టెంట్ హౌస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాటిపాముల శ్రీనివాస్

### టెంట్ హౌస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**కోరుట్ల ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి)::** కోరుట్ల పట్టణ టెంట్ హౌస్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షులుగా తాటిపాముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గంగుల రాజ్ కుమార్, ఆడిటర్ గా భారతాల వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా గూడూరి రాజేశం, సహాయ కార్యదర్శిగా పేర్ల చందు స్వామి లను అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా తాటిపాముల శ్రీనివాస్ ను చిన్ననాటి స్నేహితులు జైనోద్దిన్, రాము, రాజేశం, దిలీప్ లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంట్ హౌస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎనుగందుల ప్రసాద్, గౌరవ సలహాదారుగా కటకం జ్ఞానేశ్వర్, ఎక్కల దేవి ,పరంధాం వేముల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలు



**వేములవాడ, ఏప్రిల్ 16: నేటి మన దేశమ్ ప్రతినిధి** ప్రభుత్వ పాఠశాలలు వినూత్న కార్యక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయని పీఎం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. బన్నాజి తెలిపారు. పీఎం శ్రీ ప్రత్యేక నమోదు అభివృద్ధి డ్రైవ్ 2026-27లో భాగంగా గురువారం పాఠశాల ఉపాధ్యాయులు డోర్ టు డోర్ సర్వే నిర్వహించి, విద్యార్థులను వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలో చేర్పించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బన్నాజి మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాలలో డిజిటల్ తరగతులు, రోబోటిక్స్, వృత్తి విద్య (రిటైల్ ఫైనాన్స్), కంప్యూటర్ ల్యాబ్, అటల్ ల్యాబ్ వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. డైలీ న్యూస్ పేపర్, కరెంట్ అఫైర్స్, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, కరాటే, సైన్స్ ఫెయిర్, మ్యాథ్స్ ఫెయిర్, విద్యా విహార యాత్రలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు మిడ్ డే మీల్స్, రాగి జావా వంటి పోషకాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. కృష్ణ, ఎం. హరికృష్ణ, టి. మాధవి, కె. రాధిక, టి. సరిత, ఏ. సరళ, పి. సత్యనారాయణ, పి. రవీందర్ రావు, సీహెచ్. అరుంధతి, ఎన్. స్వాతి, టి. బాబురాజ్, కె. సుచరిత, ఏ. సునీత తదితరులు పాల్గొన్నారు.

# మీ కళలకు రెక్కలు తొడిగే అద్భుతమైన వేదిక ఈ జాబ్ మేళా

## అవంతి కళాశాలల చైర్మన్ ముత్తంశెట్టి



**భీమునిపట్నం, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** వివిధ రంగాల్లో ఉపాది అవకాశాలను అన్వేషించాలనుకునే పట్ట బద్రులకు ఒక ముఖ్యమైన వేదికగా అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలిజికల్ అకాడమి బోగాపురం క్యాంపస్ లో అవంతి కళాశాల అదినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "అవంతి భారీ జాబ్ మేళా" నిర్వహించారు. ఈ జాబ్ మేళా లో టీ.వీ.యస్,ఫాక్స్కన్,ఎంపినోల్ ,అపోలో టైర్స్ లిమిటెడ్,ఇండో - మిమ్,టాటా ఎలక్ట్రానిక్స్,ఇసాన్ ఎక్స్పిరియన్స్,టి.ఎచ్.కే.కన్సన్ ట్రెక్స్,కాజెంట్ ఈ సొల్యూషన్స్ లిమిటెడ్,డబ్లూ. ఎన్.యస్, ఎ.యమ్.సిస్,నోవల్ ఫేటెంట్ సర్వీస్,తదితర 15 ప్రముఖ కంపేనీలు పాల్గొన్నాయి .అవంతి ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాశాల ల చైర్మన్ అవంతి మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకునెందుకు ఇటువంటి జాబ్ మేళా లు ద్వారా లభించే మంచి అవకాశాలు ను సద్వినియోగం కోవాలని సూచించారు. నిరుద్యోగులకు మెరుగైన ఉపాది కల్పించాలనే ఉద్దేశంతో ఈ జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నామని అన్నారు. కంపెనీ సీఈఓ లు మాట్లాడుతూ "మీ కలలకు రెక్కలు తొడిగే అద్భుతమైన వేదిక ఈ అవంతి జాబ్ మేళా. కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా, మీలోని నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశంగా దీన్ని భావించండి. సరైన ఆశయం, కష్టపడే తత్వం ఉన్న యువత కోసం మా సంస్థ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి - విజయం మీదే అని అన్నారు. మారుతున్న కాలంతో పాటు మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోగల సామర్థ్యం నేటి యువతకు అవసరం. ఈ జాబ్ మేళా ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను మా సంస్థలోకి ఆహ్వానిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇక్కడ మీరు పొందేది కేవలం జీతం మాత్రమే కాదు, మీ కెరీర్‌ను నిర్మించుకునే ఒక గొప్ప పునాది. అని తెలిపారు. "అవంతి కళాశాల విద్యార్థులలో ఉన్న క్రమశిక్షణ, నేర్చుకోవాలనే తపన మాకు బాగా తెలుసు. అందుకే మా కంపెనీకి అవసరమైన రేపటి నాయకులను వెతుక్కుంటూ మేము ఇక్కడికి వస్తున్నాం. మీ ప్రతిభను నిరూపించుకోండి, మాతో కలిసి ప్రయాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించండి." హితవు పలికారు. అవంతి విద్యా సంస్థల డీన్ (ప్లెస్ మెంట్) డా.శ్రీనివాసరావు మాట్లాడుతూ అవంతి కళాశాల లో భవిష్యత్తు లో మరిన్ని మెగా జాబ్ మేళా లు నిర్వహించి నిరుద్యోగులకు,కంపెనీలకు మద్య వారధిగా కొనసాగుతామని తెలిపారు. అనంతరం ఇంటర్వ్యూ లో 500 మంది నిరుద్యోగులు హాజరుకాగా అర్హత సాధించిన 200 మందికి అవంతి శ్రీనివాసరావు ఉద్యోగం నియామక పత్రాలు ను అందించారు. ఈ కార్యక్రమం లో వైస్ కె.బాస్కర్ రావు,కళాళాల ప్రతినిది ముత్తంశెట్టి మహేష్,ఏఓజి ఆశోక్ కుమార్,వివిద విబాగాల అతిథులు, బోదన,బోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వెం నరేందర్ రెడ్డి ని శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి



**జూబ్లీహిల్స్ ఏప్రిల్ 16 (నేటి మన దేశమ్ ప్రతినిధి)**గురువారం ఢిల్లీ లో రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన వెం నరేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి

# జాతరలో ఘర్షణ - ముగ్గురికి జైలు శిక్ష



**బైరెడ్డిపల్లి (చిత్తూరు) ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** మండలంలోని కామిదొడ్డి గంగమ్మ జాతరలో చోటుచేసుకున్న ఘర్షణ కేసుకు సంబంధించి ముగ్గురికి కోర్టు జైలుశిక్ష విధించింది. ఆదివారం జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల మేరకు ... జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణం వద్ద పలమనేరు ప్రాంతానికి చెందిన శరణ్ కుమార్, చంద్రశేఖర్, సుందరేష్ పరస్పరం గొడవకు దిగారు. మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీయడంతో అక్కడున్న ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బైరెడ్డిపల్లి ఎస్సై చందన ప్రియ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఘర్షణకు దిగిన ముగ్గురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి పలమనేరు న్యాయస్థానానికి తరలించారు. కేసును విచారించిన జుడీషియల్ కోర్టు న్యాయ మూర్తి వాదనలు విన్న అనంతరం ముగ్గురికి 15 రోజులు జైలుశిక్ష విధించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం వారిని మదనపల్లి సబ్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై చందన ప్రియ మాట్లాడుతూ .... జాతరలు వంటి వేడుకల్లో ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని, గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి అశాంతి సృష్టించకుండా, ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

# 23 వ రోజు కు జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ రిలే నిరాహార దీక్షలు



**కాకినాడ, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద మార్చి 25 న ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు 23వ రోజైన గురువారం కూడా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు మట్టా హరనాథ్, పోర్ట్ యూనియన్ నాయకుడు ఆవుల కాశి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు లంకే ధర్మ మాట్లాడుతూ జిజిహెచ్ లో గత 20 సంవత్సరాలు గా సెక్యూరిటీ కాంట్రాక్ట్ పద్ధతిలో నడుస్తుందన్నారు. కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ వారు సిఐటియు అనుబంధ సభ్యులను 5 గురిని విధులకు దూరం చేసారన్నారు. 23 రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తున్నామన్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం ఒక్కో సెక్యూరిటీ గార్డ్ నెల జీతం లో సుమారు 2300 రూ. కాజేస్తున్నారని విమర్శించారు. గత చాలా కాలంగా అమలవుతున్న క్యాజువల్ లీవులు పూర్తిగా రద్దు చేసారన్నారు. దీనిపై విచారించి కార్మికులకు న్యాయం చేయాల్సిన జిజిహెచ్ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా సెక్యూరిటీ కాంట్రాక్ట్ యాజమాన్యం కూడా కార్మిక శాఖ ఆదేశాలు కూడా అమలు చేయడం లేదన్నారు. ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ కి నేటికీ ఫిబ్రవరి నెల జీతం జమ చేయలేదన్నారు. కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ ఎం.డి. రాజశేఖరరెడ్డి తో ఫోన్ లో సంప్రదించగా వచ్చే వారం కాకినాడ వస్తున్నట్లు తెలిపారన్నారు. 23 వ రోజు దీక్షల్లో సెక్యూరిటీ గార్డ్స్ లంకే ధర్మ, కె.భాగ్యలక్ష్మి, శేరు దుర్గ, పోతుల దేవి, ఎస్. శివగంగ లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ లతో పాటు అప్పన్న, బాలరాజు, శ్రీనివాస్, సోమరాజు , ధర్మారావు వల్ల ఆదినారాయణ, సురేష్, సత్యవతి , కృష్ణవేణి, రమేష్, కెవై కుమారి, రోజా, దేవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ విద్యుత్ కనెక్షన్లు తొలగించాలి



**ఆత్మకూరు, ఏప్రిల్ 16 (నేటి మనదేశమ్):** వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా పంట పొలాల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ కనెక్షన్లను తొలగించేందుకు విద్యుత్, అటవీశాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆత్మకూరు టైగర్ ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అప్పావ్ సూచించారు. ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని బైర్లూటి ఎకో టూరిజంలో విద్యుత్, అటవీశాఖల అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025 డిసెంబరు 5న జరిగిన సమావేశంలోని పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. ప్రత్యేకించి అటవీ సమీప, వ్యవసాయ క్షేత్రాల్లో వేటగాళ్లు అక్రమ విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేసి వన్యప్రాణులకు ముప్పు కలిస్తున్న ఘటనలు తమ దృష్టికి వచ్చాయన్నారు. వీటి నియంత్రణ కోసం గత మూడేళ్ల వ్యవధిలోని ఫీడర్లు, వారి ట్రిప్పింగ్ డేటాను ఈ నెల 25వ తేదీలోగా తమకు సమర్పించాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. అలాగే వన్యప్రాణులకు ప్రమాదం పొంచి ఉండే ప్రాంతాల్లో అమర్చిన అక్రమ విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని తెలిపారు. అదేక్రమంలో ఆయా ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే దిశగా ఆయా శాఖల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. అలాగే వన్యప్రాణులకు విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు వీలుగా అన్ని తీసుకోనున్నట్లు వెల్లడించారు.

# అనంతపురం వ్యవసాయ డివిజన్ ఏడిఏ గా ఏ.వెంకట కుమార్ బాధ్యతలు స్వీకరణ



**అనంతపురం, ఏప్రిల్ 16 (నేటి మన దేశమ్):** అనంతపురం వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులుగా ఏ. వెంకట కుమార్ గురువారం స్థానిక కక్కలపల్లిలోని రైతు సేవా కేంద్రం లో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు అనంతపురం మండల వ్యవసాయ అధికారిగా ఉన్న ఏ.వెంకట కుమార్ కు అనంతపురం ఏడిఏ గా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం పాఠకులకు విదితమే. నూతన అనంతపురం డివిజన్ ఏడిఏ గా ఏ.వెంకటా కుమర్ బాధ్యతలు చేపట్టిన కార్యక్రమంలో ... పలువురు ఎరువులు డీలర్లు, అనంతపురం వ్యవసాయ డివిజన్ లోని మండల వ్యవసాయ అధికారులు శ్యాంసుందర్ రెడ్డి, సోమశేఖర్, శుభకుమార్, సాంకేతిక వ్యవసాయ అధికారి సాయిలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ లావణ్య, వ్యవసాయశాఖ మినీ స్టీరియల్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసి డెంట్ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసా కేంద్రాలు కొండంత అండ

**అడిషనల్ డీజీపీ చారు సిన్హా**
**కరీంనగర్ భరోసా కేంద్రం తనిఖీ**



**కరీంనగర్, ఏప్రిల్ 16: నేటి మన దేశమ్ ప్రతినిధి** లైంగిక వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణంలో చేయూతను అందించి, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు 'భరోసా' కేంద్రాలు కొండంత అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర అడిషనల్ డీజీపీ (సీఐడీ, ఏసీబీ) చారు సిన్హా పేర్కొన్నారు. గురువారం నాడు కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కొత్తపల్లిలో ఉన్న 'భరోసా' కేంద్రాన్ని ఆమె సందర్శించి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను తనిఖీ చేశారు.

**రికార్డుల పరిశీలన – సిబ్బందికి సూచనలు:**కేంద్రంలోని ప్రతి విభాగాన్ని సందర్శించిన అడిషనల్ డీజీపీ, సిబ్బందితో మాట్లాడి పనితీరును సమీక్షించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు తక్షణ న్యాయ సహాయం, కౌన్సిలింగ్ అందించడంలో ఏమాత్రం జాప్యం **జరగకూడదని స్పష్టం చేశారు.?శిక్షల శాతం పెరగాలి:**ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "తెలంగాణ పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి సత్ఫలితాలను ఇస్తున్నాయి. లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కాగా ఆధారాలను సేకరించాలి. బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి" అని అధికారులను ఆదేశించారు. 2024 డిసెంబర్లో ప్రారంభమైన ఈ కేంద్రం, బాధితులకు పోలీస్ స్టేషన్లు మరియు ఆసుపత్రులకు తిరిగే ఇబ్బంది లేకుండా ఒకే చోట అన్ని సేవలు అందించడం అభినందనీయమన్నారు.తనిఖీ అనంతరం భరోసా కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకటస్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పుల్లయ్య, ఎస్సై అనూష, భరోసా కేంద్రం సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫస్ట్ మార్కులు కరీంనగర్ లోని కోట రెజోనెన్స్ విద్యార్థులకు రావడం గర్వకారణం

**విద్యార్థుల అభినందన సభలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**కరీంనగర్లో కోట రెజోనెన్స్ జూనియర్ కళాశాల బ్రాండ్ ఇమేజ్ గా మారింది**
**సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**కరీంనగర్ ఏప్రిల్ 16: నేటి మన దేశమ్ ప్రతినిధి** కరీంనగర్ లోని కోట ఇన్స్టిట్యూట్ వారి రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ కరీంనగర్ కు ఇంటర్ ఫలితాల ద్వారా రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చి పెట్టిందని ఇది కరీంనగర్ కు గర్వకారణమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు కరీంనగర్ లోని రేకుర్తి లో గల కెపిఎస్ హైస్కూల్లో కోట రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఫస్ట్ మార్కులు వచ్చిన సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు కరీంనగర్లో అనతి కాలంలోనే కార్పొరేట్ కళాశాలలను తలదన్నేలా గ్రామీణ ప్రాంతం నుండి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనె ఉద్దేశంతో ఉత్తమ పౌరులుగా తయారు చేయాలనే సంకల్పంతో కోట విద్యాసంస్థలను స్థాపించిన చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు ప్రపంచంలో చదువును మించిన ఆయుధం లేదని కష్టపడి చదువుకున్న వారే ఉన్నత స్థానాలలో ఉన్నారని కోట విద్యాసంస్థలు భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆకాంక్షించారు మరో అతిథి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన అంజిరెడ్డి కరీంనగర్ కు రాష్ట్రస్థాయిలో కీర్తి తీసుకురావడం మనందరికీ గర్వకారణం అన్నారు ఫలితాలు రావడానికి ఇంకా టైం పడతది అనుకున్నా ఒక యజ్ఞంలా కృషిచేసి తొందరలోనే ఫలితం వచ్చేలా కృషిచేసిన డాక్టర్ డి అంజిరెడ్డి ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయి పరంపర కొనసాగించాలని కోరారు కోట ఇన్స్టిట్యూట్ అనేది ఇప్పుడు కరీంనగర్లో బ్రాండ్ ఇమేజ్ గా మారిందని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు రాబోయే రోజుల్లో నెంబర్ వన్ గా కరీంనగర్ను తీర్చిదిద్దాలనే దానికి కోట విద్యాసంస్థలు బాటలు వేశాయని అన్నారు మరో అతిథి ట్రస్మ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి యొక్క క్రమశిక్షణ అతనిని బ్రాండ్ ఇమేజ్కు దగ్గరగా తీసుకు వెళ్లిందని అన్నారు కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు ఎక్కడికో వెళ్లకుండా స్మార్ట్ క్లాస్ విద్యా విధానం ద్వారా స్థానికంగానే మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో కోట విద్యాసంస్థలను స్థాపించి తొలి ప్రయత్నం లోనే రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపక బృందం ఇచ్చిన ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని సంచలనాలు నమోదు చేస్తామని డాక్టర్ డి అంజిరెడ్డి అన్నారు రాష్ట్రస్థాయిలో ఫస్ట్ మార్క్ సాధించిన ప్రథమ సంవత్సరం ఎంపీసీలో గాలి సౌమ్యశ్రీ 469, ద్వితీయ సంవత్సరం కె సహన శ్రీ 995 , ద్వితీయ సంవత్సరం బైపీసీలోజి రోషిని 993 , బైపిసి ప్రథమ సంవత్సరంలో పి శరణ్య438 లను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు లు అందించి పూల గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసినారు



**కామారెడ్డి/ఢిల్లీ: ఏప్రిల్ 16. (నేటి మనదేశమ్ ప్రతినిధి)** ఢిల్లీలో రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి కి పార్లమెంట్ ఆవరణలో శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, వివేక్, పలువురు ఎమ్మెల్యే లు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో

# సదాశివనగర్ మండలం లో సమావేశం



**కామారెడ్డి,ఏప్రిల్ 16.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై, జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మండల సమావేశంలో లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రాధాన్యంగా పరిగణించి, నిర్ణీత కాలంలో పరిష్కారం చూపించాలని సూచించారు.గ్రామ స్థాయిలో ఎదురవుతున్న తాగునీరు, రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక వసతుల సమస్యలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ సర్పంచ్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు.రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, శిక్షణలు అందిస్తూ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు, ప్రతి ఇంటికి అవగాహన కల్పించే బాధ్యత సర్పంచ్లపై ఉందన్నారు.ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలపై రైతులకు ప్రోత్సాహం కల్పించి, వ్యవసాయ రంగ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం మండల సమాఖ్య సభ్యురాలు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ అభివృద్ధిలో సంఘాల పాత్ర గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో మహిళలు ఆర్థికంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.కలెక్టర్ చొరవ తో త్వరలో మండలానికి ఆర్టిసి బస్ రానున్నదని సంతోషం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమకు స్థిరమైన నివాసం కలగడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇంతకాలం ఎదుర్కొన్న గృహ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని, తమ కుటుంబాలకు భద్రతతో కూడిన జీవనం అందిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమలాంటి పేదలకు ఇల్లు కల్పించడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంబంధిత అధికారులు పథకం అమలులో పారదర్శకతను పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ఈ ఆర్డిఓ ఎన్వి గిరి, డి ఆర్ డి ఓ సురేందర్, ప్రత్యేక అధికారి సతీష్, డి ఎం హెచ్ ఓ రవీందర్, తహసీల్దార్ సత్యం, సర్పంచ్ శిరీష, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించండి.. ప్రాణం మీదే.. ప్రయాణం మీదే .- డి.ఎస్.పి.. సతీష్ కుమార్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 16: బూర్గంపహాడ్ ( నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలస్థాయి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అధికారులు నేడు రోడ్డు ప్రమాదాల నివారణకై 'అరైవ్--అలైవ్' కార్యక్రమం నిర్వహించి ప్రజలకు పలు అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాల్వంచ సర్కిల్ డిఎస్పి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని,రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్,సీట్బెల్ట్ వాడకంపై అవగాహన, సురక్షిత ప్రయాణంపై పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం చేపడుతున్నాము అని అన్నారు. ఇంట్లో నుండి వచ్చే ప్రతి ద్విచక్ర వాహన దారుడు కచ్చితంగా హెల్మెట్ ధరించి బయటికి రావాలని, వాహన పత్రాలు ఫోర్స్ లో ఉండాలని కోరారు. అనంతరం భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటపుల్లయ్య మాట్లాడుతూ వాహనదారులు ఇంట్లో నుండి బయటకు ఎలా క్షేమంగా వెళుతున్నారో అదే "అరైవ్" అని, అదే వాహనదారులు అదేవిధంగా క్షేమంగా ఇంటికి తిరిగి రావడం "అలైవ్" అని అన్నారు, రోడ్డు భద్రత నియమాలను క్షుణ్ణంగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆయన వివరించారు. అనంతరం ఎంపీడీవో జమలారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎంత నిధులు వస్తున్నాయి అవి ప్రజలకు ఏ విధంగా, ఏ శాఖ పరంగా ఎంత అందుతున్నాయి అని, స్వయంగా తెలిపే ప్రణాళిక ఇది అని అన్నారు. ఈ కార్యక్రమంలో "అరైవ్--అలైవ్"ఒక భాగమైనప్పటికీ ఇదే ప్రధానమైనదని రోడ్డు భద్రత నియమాలు వాహదారులు తప్పనిసరిగా పాటించాలని, పాదాచారులు కూడా తగు జాగ్రత్తలు తీసుకొని రోడ్ల ఇరువైపుల నడవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు,పలువురు నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మందా నాగరాజు, మండలం ప్రజా ప్రతినిధులు, పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య, ఎంపీడీవో జమలారెడ్డి, తహసిల్దార్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ చక్రధర చారి, మిషన్ భగీరథ ఏఈ కిషోర్, అగ్రికల్చర్ ఏవో శంకర్, ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్ రెడ్డి, హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్, ఎలక్ట్రికల్ ఏఈ రామకృష్ణారెడ్డి, ఎంఈఓ ఎదు సింహరాజు, ఐకెపి/ఎపిఎం హిమవంతిని, ఏపీవో విజయలక్ష్మి, పిహెచ్సి ఎంపీ బంజర్ డాక్టర్ నాగరాజు, బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ముక్కేటేశ్వరరావు ,స్థానిక ఎస్సై మేడ ప్రసాద్, ఆర్ అండ్ బి, ఏఈ వంశీ, అడ్వకేట్ భజన సతీష్ కుమార్ తో పాటు పలువురు నాయకులు, పలు శాఖల అధికారులు, వారి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు....ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించండి.. ప్రాణం మీదే.. ప్రయాణం మీదే ..– డి.ఎస్.పి.. సతీష్ కుమార్.

# కేవీఎస్ అకాడమీలో ప్రారంభమైన యోగా తరగతులు



**పెద్దపల్లి ఏప్రిల్ 16: (నేటి మనదేశమ్):** గోదావరిఖని పద్మావతికాలనీలోనీ కేవీఎస్ డ్యాన్స్ అకాడమీలో యోగా తరగతులు ప్రారంభమయ్యాయి. స్థానిక డ్యాన్స్ మాస్టర్ విద్యాసాగర్ రూపకల్పనలో డ్యాన్స్ ఇన్స్టిట్యూట్ లో యోగా, జుంబా, వెస్ట్రన్, ఫోక్, క్లాసికల్ డ్యాన్స్ తరగతులు నిర్వహిస్తున్నారు. అన్నపూర్ణ మాతాజీ ఆధ్వర్యంలో యోగా తరగతులు ప్రారంభించారు. ఆసక్తి గల వారు 8639669102, 9948264613 నంబర్లలో సంప్రదించాలని డ్యాన్స్ మాస్టర్ విద్యాసాగర్ కోరారు.

**మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లాలో 'సంఘటన్ సృజన్ అభియాన్ ' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**



**కామారెడ్డి/సాంగ్లీ: ఏప్రిల్ 16.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ కోసం ఏఐసీసీ 'సంఘటన్ సృజన్ అభియాన్ ' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది.మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎంపికకై ఏఐసీసీ పరిశీలకులు గా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నియమితులయ్యారు.డీసీసీ ప్రెసిడెంట్ ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈరోజు సాంగ్లీ జిల్లాకు చేరుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కి స్థానిక జిల్లా నాయకులు, కార్యకర్తలు పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభమయిందని.పార్టీ బలోపేతం కోసం పాటుపడే వ్యక్తిని అధ్యక్షుడిగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.డీసీసీ అధ్యక్షుడి ఎంపిక పూర్తి పారదర్శకంగా,నాయకుల, కార్యకర్తల యొక్క అభిప్రాయాలను మరియు అన్ని అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని సహకరించాలని కోరారు.స్థానిక నాయకుల, కార్యకర్తల యొక్క అభిప్రాయాలను అధిష్టానానికి పంపి డీసీసీ పదవికి సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు.పార్టీ అధిష్టానం డీసీసీ అధ్యక్షుడి నియామకంపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ నాయకత్వాన్ని కార్యకర్తల ద్వారానే ఎంపిక చేయడం, పార్టీ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ఒక మంచి ప్రక్రియ అని అన్నారు.ఈ విధానం ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకత్వాన్ని కార్యకర్తల అభిప్రాయాల ఆధారంగా ఎంపిక చేయడం వల్ల పార్టీ సంస్థాగత నిర్మాణం మరింత బలపడటానికి దోహదం చేస్తుంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం అభ్యర్థులకు దరఖాస్తు పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో ఎంపీ ప్రణితి షిండే ,ఎంపీ విశాల్ పాటిల్, మాజీ మంత్రి మరియు ఎమ్మెల్యే విశ్వజిత్ కదమ్, పూణే మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే దీప్తి చవాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో మసానిపల్లి, చిన్న ఆత్మకూరు నుంచి కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**కామారెడ్డి,ఏప్రిల్ 16.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఊపు వచ్చింది. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో నాగిరెడ్డి పేట్ మండలం మసానిపల్లి మరియు చిన్న ఆత్మకూరు గ్రామాల సర్పంచ్‌లు, మహిళా నాయకురాలు, పాలకవర్గ సభ్యులతో కలిసి సుమారు 50 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారంతా అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై, ఎమ్మెల్యే నాయకత్వాన్ని విశ్వసించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ చేరికలతో ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# పౌష్టికాహారంతో పరిపూర్ణ ఆరోగ్యం

**కోరుట్ల మున్సిపల్ ఛైర్ పర్సన్ తిరుమల వసంత- గంగాధర్**



**కోరుట్ల, ఏప్రిల్ 16(నేటి మన దేశమ్ ప్రతినిధి ):**మహిళలు, గర్భిణీలు, కిశోర బాలికలు, చిన్నారులకు పోషకాలు ఉన్న సమతుల్య పౌష్టికాహారం అందిస్తే పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని కోరుట్ల మున్సిపల్ ఛైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అన్నారు. ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మున్సిపల్ ఛైర్ పర్సన్ తిరుమల వసంత– గంగాధర్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం భీముని అంగన్వాడి కేంద్రంలో పోషక పక్వాడ కార్యక్రమశీలో ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ ఛైర్ పర్సన్ తిరుమల వసంత –గంగాధర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 0–6 ఏళ్ల పిల్లలు తీసుకోవాల్సిన ఆహారంపై ఏర్పాటు చేసిన అవగాహన అవగాహన కల్పించారు. పోషణ పక్వడ అంగన్వాడి కేంద్రంలో పాలిచ్చే తల్లులకు శిశువుల పోషణ పై సంపూర్ణ ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిపూర్ణ పోషకాహారం వల్ల కలిగే ఆరోగ్యం గురించి క్షేత్ర స్థాయిలో ప్రజలను చైతన్య పరుస్తున్నమని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఎత్తు బరువు చూసి ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసుకుని సప్లిమెంటరీ పోషకాహార నిపుణులు అవగాహన కిషోర బాలికలకు రక్తహీనత పరీక్షలు జరుపి పోషకాహర ఆహారం అనుభవించడానికి పిల్లలు, గర్భిణీలు,బాలింతలు కౌమార దశ బాలికలు తీసుకోవాల్సిన అంశాలను వివరించారు.జంక్ ఫుడ్ తినకుండా ఇంట్లో తయారు చేసిన ఆహారం తీసుకోవడం మంచిదని 3–6 ఏళ్ల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అభివృద్ధి మైలురాళ్లు వల్ల అవగాహన కల్పిస్తున్నామని అనంతరం చిన్నారులకు అన్న ప్రాసన అక్షరాభ్యాసం బాలింత లకు, శ్రీమంతాలు మున్సిపల్ ఛైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ల చేతుల మీదుగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిడిపిఓ కాశిపాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి, ఏఎన్ఎం పి. శిరీష, జి.అన్నపూర్ణ, ఆశా, అంగన్ వాడి టీచర్లు శీలం హిమగిరి, అన్నం లక్ష్మి, కే ప్రసన్న, వి. ప్రేమలత, సిహెచ్ అరుణ, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు ఓలేపు రమ, ఏడబ్ల్యుహెచ్ బి. సుజాత తదితరులు పాల్గొన్నారు.

